


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 264 | వెల : 4 | శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్

### - పదిమంది మావోల మృతి



**ఖమ్మం, సెప్టెంబర్ 11:-** ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు- చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మిగతా2లో...



## రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

### అధికారులను అప్రమత్తం చేసిన సిఎం

### సమన్వయంతో ముందుకు వెళ్లాలని రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,సెప్టెంబర్11:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ మిగతా2లో...

## నేడు రాధాకృష్ణన్ ప్రమాణం

# చేసే ఛాన్స్

### రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు

### హాజరుకానున్న మోడీ తదితరులు

### మహా గవర్నర్‌గా రాజీనామా..

### గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:-** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలు స్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్ట నున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో మిగతా2లో...

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు

# నిర్దిష్ట గడవు

### కేసులో ముగిసిన విచారణ..తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:-** పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ మిగతా2లో...

## ఉత్తరాఖండ్‌కు ప్రధాని మోడీ రూ.1200 కోట్ల సాయం



**డెహ్రాడూన్, సెప్టెంబర్ 11:-** ఉత్తరాఖండ్‌లో వరద బాధిత ప్రాంతాలకు విపత్తు సాయంగా రూ. 1200 కోట్లు ప్రధాని మోడీ గురువా రం ప్రకటించారు. వైపరీత్యాల వల్ల మిగతా2లో...

## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు

# పూర్తి చేయండి


### కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం

### భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు

### పర్యాక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు

### శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్

### రైల్వే అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్11:** పెండి ంగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు- భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు ఉండాలని మిగతా2లో...



## గ్రూప్-1 అవకతవకలపై

# నిగ్గు తేల్చాలి

### - రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు

### ట్వీట్ చేసిన కెటిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్11:** గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మిగతా2లో...

## ఓట్ చోరీపై అణుబంబులాంటి

# ఆధారాలు

### - పునరుద్ఘాటించిన కాంగ్రెస్ నేత రాహుల్



**లక్నో, సెప్టెంబర్ 11:-** ఓట్ చోరీ గురించి త్వరలో 'అణుబాంబు లాంటి ఆధారాలు' వెల్లడిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుందని పునరుద్ఘాటించారు. ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలను వెల్లడించానని, భవిష్యత్తులో ' హైడ్రోజన్ బాంబ్ వంటి మిగతా2లో...

## యూరియా కృత్రిమ కొరతకు

# కాంగ్రెస్ కారణం

### - జాబ్ క్యాలెండర్ ప్రకటించినా నియామకాలు నిల్

### - మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



**హైదరాబాద్,సెప్టెంబర్11:** కాంగ్రె స్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. అమీర్ పేట్‌లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశా రు. గ్రూప్-1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు- బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు- దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయార య్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ- లను నడుపుతూ భావితరాలను మిగతా2లో...



వివరాలు 2లో

## గొర్రెల స్కామ్ కేసులో

# ఈడి దూకుడు

### విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు

### కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి

## 42% రిజర్వేషన్లకు లైన్‌క్లియర్




వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

మృతి చెందారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ- సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. సంఘటన స్థలి నుంచి మృతదేహాలతోపాటు- పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబాద్ ఈ30, ఎస్‌టీ-ఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారు.

# నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్‌ఎస్, బీజేడీ, ఎస్‌ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేసారు.మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సి.పి.రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈమేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే తాను రాజీపడని జాతీయవాదినని నూతన ఉపరా ష్ట్రపతిగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్ చెప్పారు. బుధవారం ముంబయిలోని రాజ్‌భవన్‌లో సత్కారం అందుకున్నారు. గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెంతో సంతో షకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను దిల్లీకి తీసుకువెళ్తున్నానని ఆయన చెప్పారు. ఛత్రప తి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే దేశంలో అణచివేతపై అంబేద్కర్ పోరు సాగించారు. అలాంటి దార్శనికుల వల్లనే ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనుగడ సాగిస్తోంది. ఇదిలావుంటే ఇండియా కూటమి తరఫున పోటీచేసి ఓడిపోయిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను కలిసి అభినందించారు.

# బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

(మొదటి పేజీ తరువాయి)

గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు.అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

# ఉత్తరాఖండ్‌కు ప్రధాని మోడీ రూ.1200 కోట్ల సాయం

(మొదటి పేజీ తరువాయి)

మృతులైన వారి కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50 వేలు వంతున ప్రకటించారు. అనాథలైన పిల్లలకు పిఎం కేర్స్ పథకం కింద సాయం చేస్తామన్నారు. బాధిత కుటుంబాలను కలుసుకుని పరామర్శించారు. విపత్తులో క్షేత్రస్థాయిలో బాధితులకు సహాయం అందించిన ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, సిబ్బందిని, వాలంటీర్లను అభినందించారు. బాధితుల పునరావాసానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. జాలీ గ్రాంట్ విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం పలికిన ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి కష్టసమయంలో బాధితులను పరామర్శించడానికి వచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ సర్కార్ అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు- పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ- పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకల కు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు- గ్రూప్-1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి.

# 42% రిజర్వేషన్లకు లైన్‌క్లియర్

హైదరాబాద్,సెప్టెంబర్11: తెలంగాణలో బిసిలకు 42% రిజర్వేషన్లకు లైన్‌క్లియర్ అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. గెజిట్ నోటిఫికేషన్ విడుదలకు గవర్నర్ అనుమతి ఇచ్చారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. 42శాతం రిజర్వేషన్‌ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదం చేసుకొని, గవర్నర్ ఆమోదానికి పంపించిన విషయం తెలిసిందే. జనాభా ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయం విధితమే. బిసిల రిజర్వేషన్‌లను ఖరారు చేసేందుకు గ్రామ పంచాయతీ స్థాయిలో సర్పంచ్ ఎన్నికలకు, ఎంపిటిసి ఎన్నికలకు మండలం యూనిట్ గా, ఎంపిపి, జడ్పీటిసి ఎన్నికలకు జిల్లా యూనిట్ గా, జడ్పీ చైర్మన్లకు రాష్ట్రం యూనిట్ గా పరిగణించనున్నారు.

# ఓట్ చోరీపై అణుబంబులాంటి ఆధారాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆధారాలు బయటపెడతానని అన్నారు.తన నియోజకవర్గం రారుబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ- (దిషా) సమావేశానికి అధ్యక్షత వహించారు. కలెక్టరేట్‌లోని బచత్ భవన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్‌ఐఆర్) గురించి మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక మరియు హర్యానాలో ఎన్నికలు దోచుకోబడ్డాయి. అధికారికంగా మరియు వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పించానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన, ఎక్స్పఎ÷-లోజివ్ ప్రూఫ్ వెల్లడించనున్నామని అన్నారు. ఓట్ చోర్, గద్దిచోర్ అనే నినాదం దేశవ్యాప్తంగా వినిపిస్తోందని అన్నారు. రాష్ట్రాల్లో ఓట్లు- దొంగిలించబడి ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయన్నది వాస్తవమని, వాటికి మీకు రుజువు ఇస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. హైడ్రోజన్ బాంబు పేలినపుడు, మొత్తం తుడిచిపెట్టు-కుపోతుందని, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బిజెపి నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు- కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీ-ని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు-, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకం గా చర్చించారు. సీఎంతో పాటు- ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు- అను సంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు- చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్‌తో పాటు- రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు- వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు.శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ- అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# గొర్రెల స్కామ్ కేసులో ఈడి దూకుడు

**విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు**

**కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి**

హైదరాబాద్,సెప్టెంబర్11: గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు- ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు- ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయారంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు- గుర్తించింది ఈడీ.ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు- తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు- ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు- రికార్డులు తయారుచేశారని.. కోట్లు- కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు- చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ.ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కానీ వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు- పేర్కొన్నారు. నకిలీ విక్రేతలు, ఫేక్ బిల్లులను మళ్లీ మళ్లీ పేర్కొంటూ డబ్బులు దోచుకున్నట్టు- ఆధారాలు గుర్తించారు. ఈడీ సోదాల్లో ప్రభుత్వ అధికారులకు, ఇతరులకు కిక్‌బ్యాక్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు-, నకిలీ చెక్ బుక్‌లు, పాస్‌బుక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

నగరంతో పాటు- రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తూ.. చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. హైదరాబాదలో హైడ్రా, జీహెచ్‌ఎంసీ, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు- కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల్లోకి భారీగా వదర నీరు చేరడంతో చెరువులను తలిపిస్తున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. హయత్‌నగర్‌లో అత్యధికంగా 9 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో తెలంగాణ దేశానికి ఆదర్శం:మంత్రి పొంగులేటి

హైదరాబాద్,సెప్టెంబర్11: స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలబడుతుందని రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలోని తన నివాసంలో ఈనెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తదితరులతో కలిసి సమీక్షించారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. అందుకే స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లను బీసీల కోసం కృషి చేస్తుంటే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అడ్డుకుంటోందని సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. కామారెడ్డి వేదికగా ఇచ్చిన బీసీ కులగణన హామీని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో సాధించామని అన్నారు.

# మహిళలకు నాణ్యమైన బతుకమ్మ చీరలు

హైదరాబాద్,సెప్టెంబర్11: మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ఫ్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి రెండ్రోజుల్లో రానున్నాయి. బీఆర్‌ఎస్ హయాంలో రేషన్ కార్డుల్లో పేరున్న మహిళలకు బతుకమ్మ చీరలు అందించింది. అయితే కొందరికి అందకున్నా.. చాలా మంది ఈ చీరలు తీసుకున్నారు. అయితే తీసుకున్న వారు సైతం ఈ చీరలు నాసిరకంగా ఉన్నాయని ఉపయోగించలేదు. రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్ లో కిలోచొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

(మొదటి పేజీ తరువాయి)

అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు- ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు- లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు.

# హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని కలిసిన ఐలాపూర్ మాణిక్ యాదవ్




**పటాన్ చెరువు, సెప్టెంబర్ 11 (న్యూస్ 9):** తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. జగన్ సార్‌ను గురువారం నాడు హైకోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఐలాపూర్ మాణిక్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.న్యాయరంగంలో ఆయన సాధించిన విజయాలు, న్యాయవాదులకు అందిస్తున్న మార్గదర్శకత, సమాజానికి చేస్తున్న సేవలు ఆదర్శనీయం అని మాణిక్ యాదవ్ పేర్కొన్నారు.అభ్యాసం, క్రమశిక్షణ, పట్టుదలతో ఎదిగిన ఏ. జగన్ సార్‌ను కలవడం ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రజల పట్ల, సమాజం పట్ల మరింత బాధ్యతతో ఉండాలని, ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించాలని అధ్యక్షుడు సూచించారు.

# ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి క్రీడల్లో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ





**సుల్తానాబాద్, సెప్టెంబర్ 11** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు జరిగిన జోనల్ స్థాయి క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. సుల్తానాబాద్ జోనల్ ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్- 14,17 బాలికలు మొదటి బహుమతి, అండర్ -14,17 బాలురు మొదటి బహుమతి, వాలీబాల్ పోటీలలో అండర్- 14,17 బాలికలు మొదటి బహుమతి సాధించగా, అండర్ 17 బాలురు మొదటి బహుమతి సాధించారు. అలాగే ఖో-ఖో పోటీలలో అండర్-14,ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందగా అండర్-17 ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందారు. అథ్లెటిక్స్ అండర్ 14 బాలుర విభాగంలోఏం సంప్రీత్ 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి,200 మీటర్లలో రెండవ బహుమతి, జి హర్ష వర్ధన్ 600 మీటర్ల పరుగు పందెంలో రెండవ బహుమతి, అండర్ 17 బాలుర విభాగంలో 400 మీటర్ పరుగు పందెంలో బ్రాంచ్ మెడల్ సాధించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని క్రీడల్లో పాల్గొనడం వల్ల మనసికంగా, శారీరకంగా ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ, సతీష్,మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలేరులో వర్ష బీభత్సం.. లోతట్టు ప్రాంతాలు జలమయం



**యాదాద్రి జిల్లా** ఆలేరులో వర్షం బీభత్సం సృష్టించింది. గురువారం కరిసి భారీ వానకు బైరామ్‌కుంట చెరువు కట్ట తెగిపోవడంతో భారీగా వరద నీరు ఇళ్లలోకి చేరింది. ఫలితంగా ఆలేరులోని లోతట్టు ప్రాంతాల్లోని పలు ఇళ్లు, కాలనీలు జలమయం అయ్యాయి. దాంతో, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య(పరిస్థితిని పరిశీలించి.. అధికారుల సమన్వయంతో సహాయక చర్యలను వేగవంతం చేశారు.బైరామ్‌కుంట చెరువు నుంచి వరద నీరు రోడ్లను ముంచెత్తింది. వరద నీరు లోతట్టు ప్రాంతాల నుంచి వెళ్లివేపోలా జేసీబీతో కాలువ తవ్వించారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. అంతేకాదు అక్కడి ప్రజలను సరక్షిత ప్రాంతాలను తరలించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. 2,3 రోజల పాటు వరద బాధితులకు ఆహారపదార్థాలను పంపాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం వరద సయాహక చర్యల గురించి కలెక్టర్ తో ఎమ్మెల్యే మాట్లాడారు.

# నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**అధికారులు.. కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేయాలి..**
**పనుల్లో నాణ్యత లోపిస్తే అధికారులు..ఏజెన్సీలపై కఠిన చర్యలు.**
**ప్రజలకు జవాబుదారీగా పని చేయండి..**
**నిరంతర పర్యవేక్షణతో సమగ్ర ఫలితాలు..**
**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**
**జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం**





**పటాన్ చెరువు ప్రతినిధి సెప్టెంబర్11.(న్యూస్ 9):**

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన లక్ష్యం లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లతో భారతి నగర్, పటాన్చెరు, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మూడు డివిజన్లో పరిధిలో చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ప్రధానంగా సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రహరీ గోడలు, స్మశాన వాటికలో అభివృద్ధి పనులు, సామాజిక ఫంక్షన్ హాళ్లు, పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ.. పలు అభివృద్ధి పనుల్లో వేగం మందగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులు కాంట్రాక్టర్లు సమన్వయం చేసుకుంటేనే సత్ఫలితాలు సాధిస్తామని సూచించారు. నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులు పూర్తిచేస్తేనే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియాలంటే నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. నిధుల విడుదల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే ప్రభుత్వంతో చర్చించి వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. .అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు అని.. నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టకపోతే సంబంధిత ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు అధికారులు సైతం కఠిన చర్యలకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి నివేదికలు అందిస్తే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతరం సమీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, ఏఈలు శివకుమార్, ఫైజన్, దివ్య తేజ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు..

# జిల్లా ఎస్పీ అమీన్పూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ





**పటాన్ చెరువు ప్రతినిధి, సెప్టెంబర్ 11 (న్యూస్ 9):**

సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఈరోజు అమీన్పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. అనంతరం పెండింగ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల రికార్డులను పరిశీలించి, లాంగ్ పెండింగ్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని సూచించారు.అస్థి సంబంధిత నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని, డైల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించాలని ఎస్పీ ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ధరఖాస్తును తప్పనిసరిగా ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ, ప్రతి ఒక్కరూ అన్ని వర్టికల్ విభాగాలలో ప్రావీణ్యత సాధించాలని, సిటిజన్ ఫీడ్‌బ్యాక్ కోడ్ స్టేషన్‌లో కనిపించేలా ఉంచాలని తెలిపారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా విని తక్షణ న్యాయం చేయాలని సూచించారు.యువత ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్‌ల వలలో చిక్కి మోసపోతున్నారని, సైబర్ క్రైమ్స్ ముఖ్యంగా పటాన్ చెర్వు, అమీన్పూర్ ప్రాంతాల్లో అధికంగా



జరుగుతున్నాయని గుర్తించారు. ఈ నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలలు, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు .ఉద్యోగుల రాకపోకలు, స్కూల్ బస్సుల వల్ల ఉదయం, సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నందున ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చేపట్టాలని సూచించారు. నేరాల నియంత్రణ, చేదనలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించి, షాపింగ్ మాల్స్, షాపులు, పెట్రోల్ బంకులు వంటి ప్రదేశాల్లో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పటాన్ చెర్వు డీఎస్పీ ప్రభాకర్, అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సువెన్ ఫార్మా కంపెనీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : కే రాజయ్య

**పటాన్ చెరు ప్రతినిధి, సెప్టెంబర్ 11:(న్యూస్ 9):**

పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సువెన్ ఫార్మా కంపెనీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు యజమాన్యం వెంటనే పరిష్కరించాలని యూనియన్ అధ్యక్షులు కే రాజయ్య డిమాండ్ చేశారు. గురువారం పటాన్ చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సువెన్ ఫార్మా కంపెనీ ముందు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దీక్షను ప్రారంభించారు. కంపెనీలో గత 15 సంవత్సరాలుగా కార్మికులు పనిచేస్తున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా యజమానియం వ్యవహరిస్తుందని, సమస్యలు పరిష్కరించకపోతే హైదరాబాద్ లో ఉన్న ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. చట్టాల ప్రకారం కార్మికులను నేరుగా ఉత్పత్తిలో పనిచేయించ ుకోరాదని కోర్టు డిపార్ట్మెంట్ చేయించుకోరాదని చెప్తున్నప్పటికీ యజమానియం పట్టించుకోవడం లేదన్నారు. కంపెనీలో పని చేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక సంఘం యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ మాణిక్ మాట్లాడుతూ యజమానియం మొండి వైఖరి విడనాడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాస్, రాజు, వెంకటేష్, చంద్రయ్య, అన్నాజీ,



శ్రీనివాస్, చంద్రకాంత్, రాములు, సురేఖ, ప్రభు, గంగమణి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బీసీ రిజర్వేషన్ల బిల్లుపై గందరగోళం స్పందించిన రాజ్‌భవన్



**హైదరాబాద్:** తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన న్యూస్ అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు.అయితే.. గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటున్నట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.

# మ్యాన్ హెూల్‌లో పడిపోయిన ఐదేళ్ల బాలిక స్పందించిన చార్మినార్ జోనల్ కమీషనర్



**హైదరాబాద్:** యాకత్ పురాలో చోటు చేసుకున్న ఓ ప్రమాదకర సంఘటనపై చార్మినార్ జోనల్ కమిషనర్ స్పందించారు. మౌలాకా చిల్లా ప్రాంతానికి చెందిన ఐదేళ్ల బాలిక ఓపెన్‌గా ఉన్న మ్యాన్ హెూల్‌లో పడిపోయిన ఘటన స్థానికులను, అధికారులను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. అయితే, అదృష్టవశాత్తూ అక్కడే ఉన్న స్థానికులు వెంటనే స్పందించి ఆ చిన్నారిని బయటకు తీశారు. ఈ ఘటనలో బాలికకు ఎలాంటి తీవ్రమైన గాయాలు కాకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.ఈ విషయం తెలిసిన వెంటనే లోకల్ డిప్యూటీ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం చిన్నారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై సమాచారం తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆ బాలిక సురక్షితంగా ఉన్నట్లు తెలుస్తోంది.కాగా, నిన్న హైడ్రా సిబ్బంది మ్యాన్ హెూల్‌ను శుభ్రం చేసిన తర్వాత, తిరిగి మూయకుండా అక్కడి నుంచి వెళ్లినట్టు తెలుస్తోంది. ఈ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనను హైడ్రా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు చార్మినార్ జోనల్ కమిషనర్ తెలిపారు. ఇలాంటి అవాంఛనీయ ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకుంటామని, సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు.

# తెలంగాణ సెక్రటేరియట్‌లో ఇంటర్నెట్ బంద్



**హైదరాబాద్ :** రాష్ట్ర సచివాలయంలో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. దీంతో సెక్రటేరియట్‌లో ఆన్‌లైన్ సేవలన్నీ బంద్ అయ్యాయి. ఎక్కడి ఫైళ్లు అక్కడే ఆగిపోయాయి. ఇంటర్నెట్ సేవలు ఒక్కసారిగా నిలిచిపోవడంతో అధికార యంత్రాంగంతో పాటు విజిటర్స్ కూడా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర సచివాలయంలో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడం ఏంటని ఆయా పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చే విజిటర్స్ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు..? ఇంత పెద్ద వ్యవస్థలో ఇంటర్నెట్ సేవలు పని చేయకపోతే.. రాష్ట్రంలో పరిపాలన ఎలా ముందుకు సాగుతుందని ప్రశ్నిస్తున్నారు.రేవంత్ రెడ్డి మెడకు కేబుల్స్ కటింగ్ వ్యవహారం చుట్టుకున్న సంగతి తెలిసిందే. ఎవడు త్రవ్వుకున్న గోతిలో వాడే పడతాడు అంటే ఇదేనేమో అని నెటిజన్లు విమర్శిస్తున్నారు. హైదరాబాద్ వ్యాప్తంగా టీజీఎస్పీడీసీఎల్ విద్యుత్ స్తంభాలకు ఉన్న ఇంటర్నెట్ కేబుల్స్‌ను కట్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో నగరంలోని పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగింది.

# దేవరకొండ పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి



**చందంపేట (దేవరకొండ), సెప్టెంబర్ 11 :** దేవరకొండ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మార్నింగ్ వాక్ (జన హిత ) కార్యక్రమంలో భాగంగా గురువారం దేవరకొండ పట్టణంలోని వివిధ వార్డులో పలు శాఖల అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రూ.కోటి నిధులతో ఎస్ఐసీ ఆఫీస్ నుండి కోర్టు వరకు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, అలాగే రూ.2 కోట్లతో కోర్టు నుండి పేట చెరువు వరకు సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, అదేవిధంగా రూ.2 కోట్లతో తుల్చమ్మ కుంట సుందరీకరణతో పాటు వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలో ఉన్న బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ హాస్టల్స్ లో నిర్లక్ష్యం వహించకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి, మాజీ మాజీ చైర్మన్లు ఆలంపల్లి నరసింహ, దేవేందర్ నాయక్, పున్న వెంకటేశ్వర్లు, వెంకటేశ్ గౌడ్, సురేశ్ గౌడ్, కొర్ర రామ్ సింగర్, హరికృష్ణ, కరుణాకర్, బికూ నాయక్, శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కొత్త రైల్వే లైన్లు



**హైదరాబాద్ :** తెలంగాణ అభివృద్ధికి కీలకమైన రంగాల్లో రవాణా ఒకటి. ముఖ్యంగా రైల్వే కనెక్టివిటీ రాష్ట్రానికి ఆర్థిక, పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో వేగంగా ప్రగతిని అందించగలదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అనేక పెండింగ్ ప్రాజెక్టులు ఉండటంతో.. వాటిని పూర్తి చేసి భవిష్యత్ అవసరాలకు తగిన విధంగా కొత్త లైన్లను ప్రతిపాదించడం అత్యవసరమని సీఎం రేవంత్ రెడ్డిఅధికారులు, రైల్వే ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంలో స్పష్టం చేశారు.కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశంలో సీఎం ప్రత్యేకంగా వికారాబాద్%-%కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులపై దృష్టి సారించారు. ఈ ప్రాజెక్టును త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన అభిప్రాయంలో.. రైల్వే మౌలిక వసతులు పూర్తయితే తెలంగాణలో సరుకు రవాణా, ప్రయాణికుల ప్రయాణం రెండింటిలోనూ విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటాయి.ఇండస్ట్రియల్ సెక్టార్‌లో భవిష్యత్ పెట్టుబడులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైల్వే లైన్ ఏర్పాటు అవసరమని సీఎం గుర్తు చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే అనుసంధానంతో రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ లైన్ ఏర్పాటుతో పరిశ్రమలకు రా మెటీరియల్ సరఫరా సులభమవడంతో పాటు, ఎగుమతులకు కూడా ఊతం లభిస్తుందని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు.రీజనల్ రింగ్ రైల్ ప్రాధాన్యతప్రస్తుతం హైదరాబాద్‌లో పెరుగుతున్న రవాణా అవసరాలను తీర్చడానికి రీజనల్ రింగ్ రైల్ అవసరమని సీఎం వివరించారు. ఈ రైల్వే లైన్ ఏర్పాటుతో హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న జిల్లాలకు నేరుగా రైల్వే కనెక్టివిటీ లభిస్తుందని... ఆర్థిక కార్యకలాపాలు విస్తరిస్తాయని ఆయన తెలిపారు.

# బీఆర్ఎస్వీ నేతలను వెంటనే విడుదల చేయాలి




**హైదరాబాద్ :** గ్రూప్-1 పరీక్షను తిరిగి నిర్వహించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్వీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన అంటే పోలీసులతో అరెస్టులు చేయించడమా..? అని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.గ్రూప్-1 అవకతవకలపై వెంటనే సీబీఐ దర్యాప్తు చేయాలి. కేసీఆర్ హయాంలో లక్షా 62 వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు జరిగాయి. కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకే ఈ ప్రభుత్వం ఉద్యోగాలిచ్చింది.. అబద్దాలు చెబుతూ కాంగ్రెస్ నేతలు కాలక్షేపం చేస్తున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పారు. వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలి. విద్యార్థుల అక్రమ నిర్బంధాన్ని ఆపాలి అని డిమాండ్ చేశారు.బీసీలకు ఇవ్వని హామీలు మేము నెరవేర్చాము. మేము ప్రజా ఉద్యమాలు, ప్రాంతీయ ఉద్యమాల నుంచి వచ్చాము. సిద్దరామయ్య చేత కామారెడ్డి డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రకటించింది. బీసీ డిక్లరేషన్‌లో సంవత్సరానికి రూ. 20వేల కోట్లు పెడతామని అన్నారు. సివిల్ కాంట్రాక్టర్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని అన్నారు. బీసీ గురుకులాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ చేసే చివరి మోసం. 42 శాతం రిజర్వేషన్లపై ఒక్క జీవో సీఎం ఇవ్వలేదు. బీసీలకు వడ్డీలేని రుణాలు ఇస్తామని అన్నారు. బీసీలకు ఫీరీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదు అని శ్రీనివాస్ గౌడ్ గుర్తు చేశారు.గీత కార్మికులకు ఎక్స్ గ్రేషియా ఇవ్వడం లేదు. వైన్స్ షాపులో 25 శాతం రిజర్వేషన్లు ఇస్తామని అన్నారు. వాకిటి శ్రీహరికి మత్స్య శాఖ ఇచ్చి నిధులు ఇవ్వడం లేదు. వాకిటి శ్రీహరికి హెూం, రెవెన్యూ శాఖ ఇచ్చి ఉంటే మంచిగా పనిచేస్తారు. చేతి వృత్తులకు కనీస గౌరవం లేదు. ముదిరాజ్ కులస్తులను బీసీ ఏ గ్రూప్‌లో చేరుస్తామని అంటున్నారు. వడ్డెరలపై కేసులు పెట్టి వేధిస్తున్నారు. సీఎం, పీసీసీ అధ్యక్షుడు చర్చించి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలకు జీవో ఇవ్వాలి. బీసీ డిక్లరేషన్ పెట్టిన నిజామాబాద్ జిల్లాలో ఒక్క బీసీకి కాంగ్రెస్ టికెట్ ఇవ్వలేదు. రాహుల్ గాంధీ ప్రతి పార్లమెంట్‌కు ఇద్దరు బీసీలకు అసెంబ్లీ టిక్కెట్లు ఇవ్వాలని చెప్పారు. మంత్రి పదవుల్లో, కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర వ్యాప్తంగా డిస్ ప్లే చేస్తామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలం రేవంత్, టీజీపీఎస్సీ చైర్మన్ పదవి నుంచి తప్పుకోవాలి



**హైదరాబాద్:** గ్రూప్-1 పరీక్షను నిర్వహించడంలో విఫలమైనందుకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీజీపీఎస్సీ చైర్మన్ వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని బీఆర్ఎస్వీనాయకులు డిమాండ్ చేశారు. లేనట్లయితే ప్రభుత్వంపై యుద్ధం చేయక తప్పదని హెచ్చరించారు. గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్‌వీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. నిరుద్యోగ యువకులతో కలిసి ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ వద్ద కలిసి శాంతియుత నిరసనకు దిగారు. దీంతో వారిని అరెస్టు చేసిన పోలీసులు అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అడిగే వారిని అరెస్టులు చేయడం కాదని, .. వాచ్చరించారు. గ్రూప్-గ్రూప్ -1పరీక్షల్లో అవకతవ కలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.జీవో నంబర్ 29ని వెంటనే రద్దు చేసి, జీవో నంబర్ 55ను అమలు చేయాలన్నారు. గ్రూప్-1పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ చేయాలన్నారు. గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీజీపీఎస్సీ చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలన్నారు. లేదంటే ప్రభుత్వంపై యుద్ధం చేయక తప్పదని, గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్వీ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు చటారి దశరథ్, జంగయ్య, నాగారం ప్రశాంత్, బొల్లు నాగరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేందర్ రావు, రాకేష్,సాయిగౌడ్, సంజయ్, రాము పాల్గొన్నారు.

# బాసర ఆలయం అభివృద్ధి కోసం భారీగా నిధులు రూ.190 కోట్లతో





**నిర్మల్ జిల్లా:** బాసర లో కొలువైన సరస్వతి అమ్మవారి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. పిల్లలకు ఇక్కడే అక్షరాభ్యాసం చేయిస్తే మంచిదని చాలా మంది నమ్ముతారు. బాసర సరస్వతి దేవిని దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక.. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలి వస్తుంటారు. ఈక్రమంలో బాసర ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకుగాను రేవంత్ సర్కార్ భారీగా నిధులు కేటాయించనుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.
తాజాగా మంత్రి జూపల్లి బాసరలో పర్యటించారు. బుధవారం నాడు ఆయన బాసర సరస్వతి దేవి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం రూ.5.75 కోట్లతో బాసరలో నిర్మించబోయే 30 పడకల హస్పిటల్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. బాసర సరస్వతి దేవి అమ్మవారి ఆలయాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి.. టెంపుల్ టూరిజం హబ్‌గా తీర్చి దిద్దుతామని చెప్పుకొచ్చారు. ఇందుకోసం రూ.190 కోట్లతో మాస్టర్ ప్లాన్‌ని అమలు చేయబోతున్నామని వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. త్వరలోనే రానున్న గోదావరి పుష్కరాల కోసం ఇప్పటి నుంచే పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పుష్కరాలను ప్రశాంతంగా నిర్వహించి విజయవంతంగా నిర్వహించాలని అన్ని శాఖల అధికారులకు ఆయన సూచనలు చేశారు. ఆ తర్వాత శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల బాసర మండలంలో వరద ముంపుకు గురైన పంట పొలాలను ఆయన పరిశీలించారు.క్యాంపస్‌లో రూ.1.70 కోట్లతో చేపట్టే మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా క్యాంపస్లో సరైన వసుతలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం మంత్రి జూపల్లి.. క్యాంపస్‌లోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎవరూ ఒత్తిడికి గురికావద్దని, ఎట్టి పరిస్థితుల్లో కూడా మనోధైర్యం కోల్పోవద్దని సూచించారు. సమస్యలు ఎదురైతే భయపడి పారిపోకూడదని తెలిపారు. మొబైల్స్ వాడుతూ టైం వేస్ట్ చేసుకోవద్దని ఆయన సూచించారు.అనంతరం మంత్రి జూపల్లి నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన లేక్ వ్యూ పాయింట్‌ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ నిర్మల్‌ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇందుకోసం అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు.

# కేటీఆర్‌కు మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన పాలన, నగరాల్లో హరిత వనరుల అభివృద్ధి కోసం కేటీఆర్ చేసిన వినూత్న కార్యక్రమాలకు గాను ఆయనకు 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు' లభించింది. సెప్టెంబర్ 24న న్యూయార్క్‌లో జరగనున్న 9వ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్‌లో అతనికి ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేస్తారు.హైదరాబాద్‌కు హరిత చైతన్యంకేటీఆర్ మున్సిపల్ పరిపాలన, పంచాయతీరాజ్ శాఖలకు మంత్రి పదవిలో ఉన్న సమయంలో హరిత హారం కార్యక్రమానికి ప్రోత్సాహం ఇచ్చారు. ఈ కృషి ఫలితంగానే రాష్ట్రంలోని పచ్చదనం 24% నుండి 33% వరకు పెరిగింది. హైదరాబాద్ నగరంలోనే కాకుండా పట్టణాలు, గ్రామాల్లో కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, పార్కులు ఏర్పాటు చేయడం, చెట్ల సంరక్షణపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టి పర్యావరణ పరిరక్షణలో తెలంగాణను అగ్రస్థానంలో నిలిపారు.ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్‌కేటీఆర్ నాయకత్వంలో అమలైన పర్యావరణ విధానాలు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిపెట్టాయి. హైదరాబాద్ నగరం తన ప్రత్యేకమైన హరిత అభివృద్ధితో అంతర్జాతీయ వేదికలపై నిలిచింది. ప్రపంచ గ్రీన్ సిటీస్ అవార్డును గెలుచుకున్న హైదరాబాద్ ప్రపంచ పటంలో "గ్రీన్ అర్బన్ మోడల్"గా ఆవిర్భవించింది. ఈ అవార్డు నగర పర్యావరణ అభివృద్ధికి గ్లోబల్ స్థాయిలో వచ్చిన గుర్తింపు.అంతేకాకుండా, ఐక్యరాజ్యసమితి నుండి ప్రత్యేక ప్రశంసలు అందుకోవడం మరో విశేషం. పచ్చదనం పెంపు, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణలో హైదరాబాద్ చేపట్టిన చర్యలను యు.ఎన్. అభినందించింది. ఈ విజయాలు కేవలం అవార్డులకే పరిమితం కాకుండా, తెలంగాణను "సుస్థిర పట్టణ అభివృద్ధి"లో ఒక నమూనాగా నిలిపాయి. హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర నగరాలకు ప్రేరణగా మారింది.అంతర్జాతీయ వేదికపై తెలంగాణతెలంగాణలో హరిత కార్యక్రమాలకు న్యూయార్క్ అవార్డు మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఇది కేటీఆర్ కు వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, తెలంగాణ రాష్ట్రం మొత్తం సాధించిన విజయానికి అంతర్జాతీయ ముద్రగా చెప్పుకోవచ్చు.

# వారిని తక్షణమే ఇళ్ల నుంచి ఖాళీ చేయించండి



**హైదరాబాద్:** గత పది రోజుల క్రితం తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురిశాయి. ఆ తర్వాత కాస్త విరామం ఇచ్చిన వరుణుడు మళ్లీ విరుచుకుపడుతున్నాడు. గురువారం సాయంత్రం హైదరాబాద్ నగరంపై కుండపోత వర్షం పడటంతో సాధారణ జీవనం పూర్తిగా దెబ్బతింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, వనస్థలిపురం వంటి ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారులు చెరువులను తలపించగా, ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. అధికారులు, పోలీసులు వెంటనే క్షేత్రస్థాయిలోకి వెళ్లి రక్షణ చర్యలు చేపట్టారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. సంబంధిత శాఖలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. ప్రతి అధికారిని అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా పురాతన ఇళ్లల్లో నివసించే కుటుంబాలను వెంటనే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే కాజ్‌వేలు, కల్వర్టులు, లోతట్టు ప్రాంతాల్లో నీటి ప్రవాహాన్ని అడ్డుకునే నిర్మాణాలను తొలగించి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇరిగేషన్ విభాగం జలాశయాల నీటి మట్టాలను నిత్యం పరిశీలించి అవసరమైతే గేట్లను ఎత్తివేయాలని చెప్పారు.

# దోపిడీ చేయడంలో కాకణికి డాక్టరేట్ ఇవ్వాలి.. సోమిరెడ్డి విసుర్లు



**నెల్లూరు, సెప్టెంబరు 11:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో జగన్ అండ్ కో రూ.3 వేల కోట్లు దోచుకున్నారని మాజీమంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో మద్యపాన నిషేధం అని చెప్పి 30వేల మంది మహిళల తాళ్లు తెంచిన ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. (గురువారం) నెల్లూరులో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి టీడీపీని, తనను తిట్టందే తిన్నది అరగదని... తిన్నది అరగక ఆపరేషన్ చేయించుకున్నది కాకణినేనని ఎద్దేవా చేశారు.కాకాణి, రామిరెడ్డిపై ఎనిమిది కేసులు ఉన్నాయని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు (గురించి మాట్లాడే నైతిక అర్హత కాకాణికి లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభను ప్రజలు విజయవంతం చేశారని చెప్పుకొచ్చారు. నెల్లూరులో సాగరమాల నేషనల్ హైవే రోడ్డు పనులు అద్భుతంగా జరుగుతున్నాయని వివరించారు. ఏఎంఆర్, మేకపాటి కుటుంబ సభ్యులు నిజాయితీగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రావెల్, ఇసుకకు వారు డబ్బులు కట్టి తోలుకుంటున్నారని స్పష్టం చేశారు. ఆ నిర్మాణ పనులను వైసీపీకి చెందిన వ్యక్తులే చేస్తున్నారని క్లారిటీ ఇచ్చారు. కాకాణికి సిగ్గు, శరం లేదని విమర్శించారు. త్వరలో కాకణి చేసిన భూ దోపిడీని ఆధారాలతో సహా బయట పెడుతానని హెచ్చరించారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.కాకాణివి నిరాధార ఆరోపణలే..'కాకాణివి అన్ని నిరాధార ఆరోపణలే. ఆయన చేసిన అవినీతి, అన్యాయాల నుంచి తప్పించుకోలేడు. కాకాణికి అవినీతి, అక్రమాలు, దోపిడీల్లో పీహెచ్‌డీ చేసిన అనుభవం ఉంది. కాకణి 204 రోజులు పోలీసుల నుంచి తప్పించు కొని తిరిగి అజ్ఞాతంలో ఉన్నారు. అలాంటి వ్యక్తిని వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడుగా జగన్ మోహన్ రెడ్డి చేశారు. కాకణికి దోపిడీలో పీహెచ్‌డీ క్రింద డాక్టరేట్ ఇవ్వాలి. పుచ్చలపల్లి, నల్లపురెడ్డి, నేదురుమల్లి, బెజవాడ లాంటి నేతలు ఏలిన నెల్లూరు జిల్లాలో.. కాకాణి లాంటి వారిని చూడాల్సి వస్తోంది. మేము అధికారంలోకి వస్తే అని కూటమి నేతలను కాకణి బెదిరిస్తున్నాడు.. మేము భయపడం. కోర్టు ఆర్డర్‌ను కాకణి లెక్క చెయడం లేదు.. ఆయన బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలి' అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# భవిష్యత్తులో సుపరిపాలన అందిస్తూ పెట్టుబడులు తీసుకొస్తాం



**అనంతపురం, సెప్టెంబరు 11 :** సూపర్ సిక్స్ సభ ఘన విజయం సాధించిందని తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సూపర్ సిక్స్ సభకు రెండు లక్షల మంది వస్తారని అంచనాలు వేసుకుంటే మూడు లక్షలకుపైగా హాజరయ్యారని చెప్పుకొచ్చారు. ప్రజలే తమ బలం, తమ విశ్వాసమని ఉద్ఘాటించారు.గురువారం) అనంతపురంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సూపర్ సిక్స్ సభకు స్వచ్ఛందంగా ప్రజలు తరలి వచ్చారని తెలిపారు. తొలి ఏడాదిలోనే కూటమి ప్రభుత్వ హామీల అమలు, సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని ఉద్ఘాటించారు పల్లా శ్రీనివాసరావు.భవిష్యత్తు వైపు ధైర్యంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. కూటమికి ప్రజలు ఇచ్చిన ఈ విజయానికి గౌరవ వందనం చేస్తున్నామని అన్నారు. 2029 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వివరించారు పల్లా శ్రీనివాసరావు.వైసీపీది విష ప్రచారం.. 'సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ దిగ్విజయంగా సాగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావని బెదిరించి ఈ సభకు తాము తీసుకొచ్చామని వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారు. బెదిరించి వందమందిని తీసుకురావచ్చు... లక్షలాది మంది ప్రజలు ఎలా వస్తారు. మా పాలన విధానాలు సంక్షేమ పథకాలు అమలుపై ప్రజలు సంతోషంగా ఉన్నారు. అందుకే అంత పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. ఈ సభను దిగ్విజయం చేసిన మూడు పార్టీల నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు. తొలి ఏడాదిలోనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేశాం. భవిష్యత్తులో సుపరిపాలన అందిస్తూ పెట్టుబ డులు తీసుకొస్తాం. భవిష్యత్తులో కూడా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. జగన్ అధికారంలో ఉండగా ఒక్కసారైనా ప్రజల్లోకి వచ్చారా. ప్యాలెస్‌లో ఉంటూ ఫేక్ ప్రచారాలు చేశారు. అమరావతి, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, రైతుల విషయంలో అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జనం మధ్య ఉండే నాయకుడు. జగన్ అసత్యాలు నెగ్గవు' అని పల్లా శ్రీనివాసరావు విమర్శించారు.

# అనుకూలించని పర్యావరణం ఆఖరి నిమిషంలో డిప్యూటీ సీఎం పర్యటన రద్దు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ బాపట్ల జిల్లా పర్యటన రద్దయింది. పర్యావరణం అనుకూలంగా లేఖపోవడంతో ఆఖరి నిమిషంలో పవన్ తన పర్యటనను రద్దు చేసుకున్నారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ బాపట్లలో గురువారం పర్యటించాల్సి ఉంది. అయితే, జిల్లాలో పిడుగులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో హెలికాప్టర్ ప్రయాణానికి అధికారులు అనుమతి నిరాకరించినట్లు తెలుస్తున్నది. దీంతో తన పర్యటనను రద్దుచేసుకున్న పవన్..ఇప్పటికే ఒకసారి నీటి శాంపిల్స్ పరీక్షించారని, ఎలాంటి సమస్యా లేదని తేలిందని తెలిపారు . మరోసారి బాపట్ల వెళ్లాలని నిర్ణయించారు.షెడ్యూలు ప్రకారం అటవీ అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకునేలా సూర్యలంక రోడ్డులోని నగరవనం అటవీ పార్కులో నిర్మించిన అమరుల స్థూపాన్ని డిప్యూటీ సీఎం ఆవిష్కరించాల్సి ఉన్నది. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 23 మంది అటవీ అమర వీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం తోపాటు. .వచ్చిందనేది గుర్తిస్తున్నా మని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా తెలిపారు.తక్షణ చర్యలకు ఆదేశించారు. డయేరియా కేసులపై సీఎం చంద్రబాబు ఫోన్ చేసి వివరాలు అడిగారని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారని తెలిపార రాజమండ్రి నుంచి ప్రత్యేకంగా తెప్పించిన తాళపత్ర గ్రంథం మొక్కలను సూర్యలంక తీర ప్రాంతంలో పవన్ కల్యాణ్ నాటాల్సి ఉంది.

# జడ్పీటీసీ ఎన్నికల్లోనే దిక్కు లేదు 2029 గురించి కలలెందుకు



**అమరావతి:** వైసీపీ అధినేత జగన్ రెడ్డి ప్రెస్ మీట్‌లో చెప్పిన మాటలన్నీ అబద్ధాల మూటలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. జగన్ అంటే అబద్ధాల పుట్ట, మోసాల దిట్ట, అవినీతిలో పరాకాష్ట అంటూ నిప్పులు చెరిగారు. జగన్ రెడ్డి కట్టిన మెడికల్ కాలేజీలను జనాలు చూసి అహా అనడం కాదు.. మా కర్మరా బాబు అంటున్నారని వ్యంగ్యంగా విమర్శించారు. జగన్ రెడ్డిలా అబద్ధాలు చెప్పే వాడు ప్రపంచంలోనే ఉండడని ఎంపీ వ్యాఖ్యానించారు. జగన్ హయాంలో కోవిడ్ వస్తే రాష్ట్రంలో వైద్య సేవలు సరిగా లేవని వైసీపీ మంత్రులు పక్క రాష్ట్రాలకు పరుగులు తీశారని ఎద్దేవా చేశారు.85 శాతం హామీలను ఎగొట్టి..ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో 27 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారని అన్నారు. వైద్యం అంటే మానవ సేవ.. అలాంటి మానవసేవలో కూడా జగన్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడని ఎంపీ ఫైర్ అయ్యారు. హైదరాబాద్‌లో ఉన్న నిజామ్స్, తిరుపతిలో బర్డ్స్, తిరుపతి మహిళా మెడికల్ కాలేజీ, మంగళగిరిలో ఎయిమ్స్ ఇలా అనేకం నిర్మించింది చంద్రబాబు కాదా? అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి తన హయాంలో 85 శాతం హామీలను ఎగొట్టి.. నేడు కూటమి ప్రభుత్వం 15 నెలల సంక్షేమ పథకాలపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నాయకుడి లక్షణమంటే ఇదిఉచిత బస్సు పథకం ద్వారా 5 కోట్ల మంది ఇప్పటివరకు ఉచిత బస్సు ప్రయాణం చేశారని చెప్పారు. రూ.200 కోట్లు ఆదా చేశారన్నారు. జగన్ రెడ్డి ప్రెస్ మీట్ చూసి రాష్ట్ర ప్రజలు ఛీ కొడుతున్నారని కామెంట్స్ చేశారు. ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి పారిశ్రామిక వేత్తలను బెదిరించి, భయపెట్టడమే తప్ప పరిశ్రమలను తీసుకొచ్చింది లేదని మండిపడ్డారు. మరో 20 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వమే రాష్ట్రంలో ఉంటుందని జోస్యం చెప్పారు. నేపాల్‌లో తెలుగు వారు చిక్కుకుంటే అనంతపురం సభకు కూడా రాకుండా మంత్రి నారా లోకేష్ వారిని తీసుకొచ్చేందుకు శ్రమించారని.. అది నాయకుడి లక్షణమని ప్రసంశించారు.గంటన్నర.. అన్నీ అబద్ధాలు, మోసాలే.దేశంలో ఉన్న ప్రతి నాయకుడు సీఎం చంద్రబాబు విజన్‌ను చూసి మెచ్చుకుంటున్నారని మాట్లాడారు. ఆయన గురించి అబద్ధాలు, తప్పుడు మాటలు మాట్లాడుతున్న జగన్ రెడ్డి వెళ్లి నూతిలో దూకాలన్నారు. గంటన్నర ప్రెస్ మీట్‌లో జగన్ చెప్పినవన్నీ అబద్ధాలు, మోసాలేనని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి నేడు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలను స్వాగతించాల్సింది పోయి విమర్శించడమే పనిగా జగన్ రెడ్డి పెట్టుకున్నాడని విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి జేజేలు కొడుతున్నారని.. అనంతపురం సభను ప్రజలు సూపర్ హిట్ చేశారని పేర్కొన్నారు.2029పై కలలెందుకు? ప్రపంచంలో ఎక్కడ తెలుగు వారు ఇబ్బందుల్లో ఉన్నా అండగా ఉండేది సీఎం చంద్రబాబు ఒక్కరేనని కొనియాడారు. కియా మోటర్స్ ద్వారా రాయలసీమలో వేల మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయని, అలాంటి పరిశ్రమను జగన్ తన హయాంలో ఇబ్బందులకు గురిచేశాడని దుయ్యబట్టారు. ఒక్క ఛాన్స్ ఇస్తేనే రాష్ట్రాన్ని లూటీ చేశావ్.. పులివెందుల జడ్పీటీసీ ఎన్నిల్లోనే నీకు దిక్కు లేదు.. రాబోయే 2029 గురించి ఎందుకు కలలు కంటున్నావని జగన్‌పై ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# ఏపీ లిక్కర్ స్కాం జగన్ సన్నిహితుడి ఇంట్లో సిట్ సోదాలు



**అమరావతి, సెప్టెంబరు 11:** ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేస్తున్నారు. సునీల్ రెడ్డికి చెందిన పది కంపెనీల్లో సోదాలు జరుగుతున్నాయి. పది కంపెనీలకు గానూ ఐదు కార్యాలయాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంల్లోని ఐదు కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు.బంజారాహిల్స్ రోడ్ నెంబర్-3 - స్నేహ హౌస్, బంజారాహిల్స్ - రోడ్ నెంబర్ - 2- సాగర్ సొసైటీ, కాటేదాన్ - రాజేందర్ నగర్, ఖైరతాబాద్ - కమలాపురి కాలనీ - ఫేజ్ వన్‌లో ఉన్న కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. వాల్తేర్ రోడ్ - వెస్ట్ వింగ్ - విశాఖపట్నంలో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ - విశాఖపట్నంల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు సిట్ అధికారులు హైదరాబాద్‌లోని 8 కంపెనీలకు గానూ 4 కార్యాలయాలు, విశాఖపట్నంలోని రెండు కంపెనీల్లో ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు సునీల్ రెడ్డి.ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ స్మార్ట్ ఇన్‌ఫ్రా కాన్, గ్రీన్ టెక్ ఇంజనీరింగ్ సిస్టమ్స్, శేఖర్ ఫౌండేషన్, గ్రీన్ టెల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ కార్ట్ మీడియా, వయోలేటా ఫర్నిచర్స్, గ్రీన్ స్మార్ట్, జెన్సీస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్, గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రేడింగ్ కంపెనీలు నిర్వహిస్తున్నారు సునీల్ రెడ్డి. ప్రైవేట్ లిమిటెడ్, ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలను నిర్వహిస్తు న్నారు. సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేస్తుండటంతో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఏపీలో 11 మంది ఐఎఫ్ఎస్‌ల బదిలీలు



**అమరావతి:** ఏపీలో 11 మంది ఐఎఫ్ఎస్ అధికారుల బదిలీలు జరిగాయి.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా రాజేంద్రప్రసాద్ నియమితులయ్యారు. అలాగే మిగతా అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి.అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా ఎస్.ఎస్.శ్రీధర్, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా శర్వణన్, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ రీజనల్ మేనేజర్‌గా శ్రీకాంతనాథరెడ్డి, శ్రీశైలం ప్రాజెక్ట్ టైగర్ సర్కిల్ ఫీల్డ్ డైరెక్టర్‌గా విజయ్‌కుమార్, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కర్నూలు సర్కిల్‌గా బీవీఏ కృష్ణమూర్తి, సిల్వి కల్చరిస్ట్ బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ అధికారిణిగా బబిత, డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారిగా జీజీ నరేంద్రన్, తిరుపతి డీఎఫ్‌వోగా వి.సాయిబాబా, ఆత్మకూరు అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా విఘ్నేష్‌అప్పావో, నెల్లూరు అభివృద్ధి కార్పొరేషన్ రీజనల్ మేనేజర్‌గా పి.వివేక్ నియమితులయ్యారు.

# ఏపీలో మళ్లీ ఐఏఎస్‌లు బదిలీ




**అమరావతి, సెప్టెంబర్ 11:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మళ్లీ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈసారి 12 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు సోమవారం అంటే.. ఆగస్టు 8వ తేదీన రాష్ట్రంలోని 11 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మూడ్రోజుల వ్యవధిలోనే మరోమారు ఐఏఎస్ అధికారులను బదిలీ చేయడం గమనార్హం. అయితే ఈసారి ఈ బదిలీ ప్రక్రియలో పలు జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది ఏపీ సర్కార్.

# మానవత్వం మరిచిన తండ్రి చిన్నారిని దారుణంగా




**కర్నూలు, సెప్టెంబరు 11:** జిల్లాలోని దేవనకొండలో దారుణం ఘటన జరిగింది. ఎనిమిది నెలల చిన్నారిని నీటి డ్రమ్ములో ముంచి చంపేశాడు తండ్రి వీరేశ్. అనంతరం భార్య శ్రావణిని కొట్టి చంపేయడానికి ప్రయత్నించాడు భర్త వీరేశ్. శ్రావణి పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు, స్థానికులు కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం శ్రావణికి వైద్యం అందిస్తున్నారు వైద్యులు.కాగా, గతంలో మొదటి భార్యని చంపేసి జైలుకు వెళ్లివచ్చాడు వీరేశ్. అయితే, వీరేశ్‌పై కర్నూల్ జిల్లా పోలీసులకుశ్రావణి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. నిందితుడు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే, ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభతో జగన్‌కు దిమ్మతిరిగింది: మంత్రి గొట్టిపాటి



**అమరావతి, సెప్టెంబరు 11:** సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలికారని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ సభతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దిమ్మ తిరిగిందని విమర్శించారు. జగన్‌కు ప్రజలు గట్టి సమాధానం ఇచ్చారని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ సభ దెబ్బతో వైసీపీ దుకాణం పూర్తిగా మూతపడినట్లేనని విమర్శించారు గొట్టిపాటి రవికుమార్.(గురువారం) అమరావతిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. యూరియా కొరతపై రైతు పోరు అంటూ జగన్ అండ్ కో హడావుడి చేస్తే ఒక్క రైతు కూడా వైసీపీకి మద్దతు తెలపలేదని విమర్శలు చేశారు. వైసీపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పినా కాంట్రాక్టర్లను బెదిరించే రీతిలో జగన్, ఆయన అనుచరులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ తన సైకోయిజాన్నిఇంకా మార్చుకోలేదని ధ్వజమెత్తారు. జగన్ మళ్లీ అధికారంలోకి రావడం ఇక కలేనని జగన్ డ్రామాలను ప్రజలు ఇక నమ్మరని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అన్బుమణి కలుపు మొక్కను తీసేశాం: ప్రకటించిన సీనియర్ రామదాస్



**చెన్నై:** పత్తలి మక్కల్ కచ్చి(పీఎంకే) వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి ఆయన కుమారుడు అన్బుమణి రాందాస్‌ను తొలగించినట్లు ప్రకటించారు. అన్ని పోస్టుల నుంచి అన్బుమణిని తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తండ్రి ఆరోపించారు. కుమారుడిని కలుపు మొక్కతో పోల్చారు. కుటుంబంలో చెలరేగిన చిచ్చును చల్లార్చేందుకు అన్బుమణి పలుమార్గాల్లో ప్రయత్నాలు చేశారు. కానీ ఆయన ప్రయత్నాలు ఫలించలేదు. అన్బుమణిపై ఉన్న 16 ఆరోపణలకు సమాధానం ఇవ్వడం విఫలమైనట్లు ఆరోపించారు. తైలపురంలో ఉన్న ఫార్మ్‌హౌజ్‌లో జరిగిన భేటీ తర్వాత సీనియర్ రాందాస్ ఈ ప్రకటన చేశారు. పీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాత్రమే కాదు, అతన్ని పార్టీ నుంచి పూర్తిగా వెలి వేస్తున్నట్లు సీనియర్ రాందాస్ తెలిపారు. అన్బుమణి అనే కలుపు మొక్కను పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు ఆయన చెప్పారు. 16 అభియోగాలపై వివరణ ఇవ్వాలని అన్బుమణికి షోకాజు నోటీసులు ఇచ్చమన్నారు. కానీ ఆయన వ్యక్తిగతంగా కానీ, లిఖితపూర్వకంగా కానీ సమాధానం ఇవ్వలేదన్నారు.

## నేపాల్ తాత్కాలిక ప్రధాని రేసులో కుల్మన్ ఘిసింగ్.



**నేపాల్ :** నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఆపద్ధర్మ ప్రధాని రేసులో కొత్త వ్యక్తి దూసుకొచ్చారు. ఎలక్ట్రికల్ ఇంజినీర్ కుల్మన్ ఘిసింగ్‌ఆ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. జెన్ జెడ్ నిరసనకారులు ఆయన మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ చీఫ్‌గా ఉన్న ఆయన నేపాల్ తాత్కాలిక ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కుల్మన్ ఘిసింగ్‌కు అధికార వర్గాల్లో మంచి గుర్తింపు ఉన్నది. ఆయనకు క్లీన్ ఇమేజ్ ఉంది. దేశంలో విద్యుత్తు సమస్యను తీర్చిన వ్యక్తిగా ఆయన్ను గుర్తిస్తారు. వాస్తవానికి ఆపద్ధర్మ ప్రధాని రేసులో కాఠ్మాండు మేయర్ బాలెన్ షా, మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి ఉన్నారు. కానీ వాళ్లను వెనక్కి నెడుతూ కుల్మన్ ఘిసింగ్ ముందుకు వచ్చారు. బాలెన్ షా, సుశీల కుర్కిలు.. తాత్కాలిక ప్రధాని బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తిగా లేనట్లు తెలుస్తోంది. మాజీ జడ్జీలు ప్రధానులు కాలేరని రాజ్యాంగం చెబుతున్నట్లు కొందరు నిరసనకారులు వాదించారు. సుశీల వయసు 73 ఏళ్లు కావడంతో.. ఆ లేట్ ఏజ్‌లో ఆమె దేశాన్ని లీడ్ చేయలేరని విమర్శలు వచ్చాయి. కుల్మన్ ఘిసింగ్ ఇండియాలోని జెంషెడ్‌పూర్‌లో ఉన్న రీజినల్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదివారు. ఆ తర్వాత నేపాల్‌లోని పుల్‌చోక్ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యను పూర్తి చేశారు. ఎంబీఏ కూడా చదివారాయన.

## రష్యా ఆర్మీలో చేరొద్దు ఆ ఆఫర్లు ప్రమాదకరం: కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక



**రష్యా :** కొందరు భారతీయులు రష్యా ఆర్మీలో చేరి ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో పాల్గొంటున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్త మైంది. రష్యా ఆఫర్లు అందుకుని, ఆ దేశ సైన్యంలో చేరడం ప్రమాదకరమని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. రష్యా సైన్యంలో చేరి కష్టాలు కొని తెచ్చుకోవద్దని సూచించింది 'రష్యా సైన్యంలో భారతీయులు ఉన్నట్టు కొన్ని నివేదికలు మా దృష్టికి వచ్చాయి. రష్యా సైన్యంలో చేరేందుకు ఇచ్చే ఆఫర్లకు దూరంగా ఉండండి. అది చాలా ప్రమాదకరం. రష్యా సైన్యంతో కలిసి పని చేయడం వల్ల ఎదురయ్యే ఇబ్బందుల గురించి ఇప్పటికే పలుమార్లు హెచ్చరించాం. ఎవరూ రష్యా సైన్యంలో చేరకండి. ఇప్పటికే అక్కడ పని చేస్తున్న వారిని వెనక్కి పంపించాల్సిందిగా రష్యా అధికారులను కోరుతున్నాం. వారి కుటుంబాలను కూడా సంప్రదిస్తున్నాం' అని కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటన చేసింది రకరకాల ఉద్యోగాలు, నిర్మాణ రంగంలో పనుల పేరుతో చాలా మంది భారతీయులను రష్యాకు తీసుకెళ్తున్నారు. అక్కడ వారిని బలవంతంగా యుద్ధరంగంలోకి దింపుతున్నారు . ఈ మేరకు ఇద్దరు భారతీయ పౌరులు ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. వారిని విజిటర్స్ వీసాల మీద రష్యా తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. వీరి వ్యవహారంపై కేంద్రం స్పందించింది. వెంటనే రష్యా అధికారుల దృష్టికింది. రష్యా ఆర్మీలో ఉన్న వారిని వెంటనే స్వదేశానికి పంపించాలని ఒత్తిడి తీసుకొస్తోంది.

## బీహార్‌లో ఆర్జేడీ నేత దారుణ హత్య



**బీహార్ :**బీహార్ లో ఓ రాజకీయ నేత దారుణ హత్యకు గురయ్యాడు. ఆర్జేడీకిచెందిన రాజ్‌కుమార్ రాయ్ అలియాస్ అల్లా రాయ్‌ని గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ హత్య రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఎస్పీ పరిచయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చిత్రగుప్త నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని మున్నాచక్ ప్రాంతంలో ఈ హత్య జరిగింది. బుధవారం రాత్రి బైక్‌పై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు రాయ్‌పై కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ దాడిలో రాయ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. రాయ్‌ని ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. హత్య జరిగిన ప్రదేశంలో ఆరు బుల్లెట్ షెల్స్ లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. భూ వివాదమే హత్యకు కారణమని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాట్నా లోని రాఘోపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు రాజ్‌కుమార్ రాయ్ సిద్ధమయ్యారు.

# పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ధర్మాసనం తీర్పు వెలువరించిన ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేతపై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాల పైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

# మహారాష్ట్ర గవర్నర్ బాధ్యతల నుంచి తప్పుకున్న సీపీ రాధాకృష్ణన్



**మహారాష్ట్ర:** గవర్నర్‌పదవి నుంచి సీపీ రాధాకృష్ణన్ వైదొలిగారు. ఇటీవలే జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఆయన గెలుపొందిన విషయం తెలిసిందే. రేపు ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో మహా గవర్నర్ పదవి నుంచి వైదొలిగారు. గుజరాత్ గవర్నర్‌ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది. భారత 15వ ఉప రాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికలో ఆయనకు 452 ఓట్లు రాగా, విపక్షానికి చెందిన ఆయన ప్రత్యర్థి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు లభించాయి. 152 ఓట్ల తేడాతో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఈ నేపథ్యల శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో రాధాకృష్ణన్ చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుమ ుందు జార?ండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చెరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

# డీఎంకే నిలిపేసిన పథకాలు మళ్లీ ప్రారంభిస్తాం



**చెన్నై:** తాము అధికారంలోకి వస్తే డీఎంకే ప్రభుత్వం నిలిపేసిన పథకాలను మళ్లీ ప్రారంభిస్తామని మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ప్రకటించారు. కోవై జిల్లా పొల్లాచ్చి అసెంబ్లీ నియోజకవర్గంలో బుధవారం ఉదయం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో కుల సంఘాల ప్రతినిధులు, రైతులు, నేత కార్మికులు, పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు. ఈపీఎస్ ప్రసంగానికి ముందుగా ఆయా సంస్థల తరఫున ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఓ రైతు మాట్లాడుతూ... అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో కల్లు దుకాణాలు ఎందుకు ప్రారంభించలేదని నిలదీయడంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. అనంతరం ఈపీఎస్ మాట్లాడుతూ... రేషన్ దుకాణాల్లో పామాయిల్‌కు బదులు కొబ్బరి నూనె పంపిణీ చేయాలని, కల్లు గీతకు అనుమతించాలని రైతులు కోరుతున్నారని, దీనిపై అన్నాడీఎంకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కోవై ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో లేవన్నారు. అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో అమలుపరిచిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాజకీయకక్ష్య కారణంగా డీఎంకే ప్రభుత్వం అటకెక్కించిందని, వాటిని తాము అధికారంలోకి వచ్చాక మళ్లీ ప్రారంభిస్తామని హామి ఇచ్చారు. సభలో మాజీ మంత్రి ఎస్పీ వేలుమణి, మాజీ డిప్యూటీ స్పీకర్ పొల్లాచ్చి జయరామన్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. 22న శివగంగలో ధర్నా..శివగంగ జిల్లా మానామదురై మున్సిపాలిటీ పనితీరుకు నిరసనగా ఈ నెల 22న శివగంగలో అన్నాడీఎంకే తరఫున ధర్నా నిర్వహించనున్నట్లు ఈపీఎస్ ఓ ప్రకటనలో తెలిపారు. మానామదురై సిప్కాట్ పారిశ్రామికవాడలో రెండేళ్ల క్రితం మెడికేర్ ఎన్విరాన్‌మెంటల్ సంస్థ మెడికల్ బయో వ్యర్థాలను రీసైక్లింగ్ చేసే కర్మాగారాన్ని ప్రారంభించేందుకు యత్నించగా ,స్థానికులు అభ్యంతరం తెలియజేయడంతో నిలిపివేశారు. అయితే, ప్రస్తుతం డీఎంకే ప్రభుత్వం ఆ కర్మాగారానికి అనుమతులు ఇవ్వడంతో పనులు ప్రారంభించారని తెలిపారు. డీఎంకే ప్రభుత్వ తీరును, మున్సిపాలిటీ వైఖరిని ఖండిస్తూ ఈ నెల 22వ తేది ఉదయం మానామదురై తహసీల్దార్ కార్యాలయం ధర్నా నిర్వహించనున్నట్లు ఈపీఎస్ తన ప్రకటనలో తెలిపారు.

# రాజకీయంగా లక్ష్యం చేసుకునేందుకు సోషల్ మీడియాలో పెయిడ్ క్యాంపెయిన్ : నితిన్ గడ్కరీ




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** ఈ20 బ్లెండింగ్ పెట్రోల్‌కు వ్యతిరేకంగా తనను రాజకీయంగా లక్ష్యం చేసుకునేందుకు సోషల్ మీడియాలో పెయిడ్ క్యాంపెయిన్ నడుస్తుందని కేంద్ర రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆరోపించారు. ఆటో మొబైల్ తయారీదారుల సంఘం వార్షిక సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ20 బ్లెండింగ్ పెట్రోల్ విమర్శలపై నితిన్ గడ్కరీ ఎదురుదాడి చేశారు. పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్‌పై అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఆటోమొబైల్ తయారీదారులు, ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్‌పై తమ పరిశోధనలను పంచుకున్నాయని గడ్కరీ తెలిపారు.'మీ పరిశ్రమ పనిచేసే విధానం తరహాలోనే రాజకీయాలు కూడా పనిచేస్తాయి. సోషల్ మీడియా పెయిడ్ క్యాంపెయిన్ జరుగుతోంది. ఇది నన్ను రాజకీయంగా లక్ష్యంగా చేసుకునేందుకే. దాంట్లో ఎలాంటి వాస్తవం లేదు. ప్రతీది స్పష్టంగా ఉంది. ఇథనాల్ మిశ్రమం అనేది దిగుమతికి ప్రత్యామ్నా యం. కాలుష్య రహితమైంది. స్వదేశీ' అని గడ్కరీ తెలిపారు. భారత్ శిలాజ ఇంధనాల దిగుమతిపై భారీ మొత్తాన్ని ఖర్చు చేస్తుందని గడ్కరీ తెలిపారు. శిలాజ ఇంధన దిగుమతులను తగ్గించడానికి, ఆదా చేసిన మొత్తాన్ని భారత ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి పెట్టడానికి ప్రయత్నించడం మంచి చర్య కాదా? అని ఆయన ప్రశ్నించారు. 'మక్కజొన్న నుంచి ఇథనాల్‌ను తయారు చేస్తాం. ఈ చర్య రైతులకు రూ. 45వేల కోట్ల ప్రయోజనం చేకూర్చింది' అని పేర్కొన్నారు.

# భారీ ఉగ్రకుట్ర భగ్నం- ఢిల్లీ స్పెషల్ పోలీసుల ఆపరేషన్



స్పెషల్ సెల్ అరెస్టు చేసిన ఐదుగురు ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన హ్యాండ్లర్ల సూచనల ఆధారంగా పని చేస్తున్నారని ఢిల్లీ స్పెషల్ సెల్ అదనపు సీపీ ప్రమోద్ సింగ్ కుష్వాహా తెలిపారు. మొత్తం 11 మందిని విచారించిన తర్వాత ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ ఉగ్రవాద మాడ్యూల్‌లో ప్రధాన పాత్ర డానిష్‌ది అని ఢిల్లీ స్పెషల్ సెల్ అదనపు సీపీ తెలిపారు. ఇతడు

**న్యూఢిల్లీ:** దేశంలో భారీ ఉగ్ర కుట్రను ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు భగ్నం చేశారు. ఉగ్రవాద మాడ్యూల్‌కు సంబంధించి నిన్న ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు ఇవాళ మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ముష్కరులంతా ఉగ్రవాదానికి బాగా ఆకర్షితులయ్యారనీ, పాకిస్థాన్‌కు చెందిన హ్యాండ్లర్ల సూచనలతో ఇక్కడ పని చేస్తున్నారని ఢిల్లీ పోలీసులు తెలిపారు. పేలుడు పదార్థాలు తయారు చేసేందుకు వాడే వస్తువులను ఈ ముష్కరుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిఘా వర్గాల సమాచారంతో దేశవ్యాప్తంగా తనిఖీలు నిర్వహించిన ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఉగ్రవాద మాడ్యూల్‌కు సంబంధించి సుఫియాన్‌లను ఢిల్లీలో అరెస్టు చేశారు. అషర్ డానిష్‌ను ఝార?ండ్‌లోని రాంచీలో అరెస్టు చేశారు. హుజైఫా యమన్‌ను తెలంగాణలో, కమ్రాన్ ఖురేషీని మధ్యప్రదేశ్‌లో అరెస్టు చేశారు. ముష్కరుల నుంచి 'ఐఈడీ'ల తయారీకి వాడే ముడి సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. దేశీయంగా తయారు చేసిన పిస్టల్, లైవ్ మందుగుండు సామగ్రితో సహా హైడ్రోక్లోరిక్ ఆమ్లం, నైట్రిక్ ఆమ్లం, సల్ఫర్ పౌడర్, వైర్లు, ఎలక్ట్రానిక్ సర్క్యూట్లు, ల్యాప్ హ్యాండ్లర్ల సూచనల ఆధారంగా పని చేస్తున్న ముష్కరులు!ఢిల్లీ పైకి ఓ ప్రొఫెషనల్ కంపెనీని నడుపుతున్నట్లు వ్యవహరిస్తాడని చెప్పారు. నిఘా వర్గాలకు అనుమానం రాకుండా సంప్రదింపులు అతడి ఉగ్రవాద ముఠా మాత్రం అంతర్గతంగా ఘజ్వా లీడరని పిలుస్తారని వివరించారు. డానిష్ తర్వాత రెండో కీలక వ్యక్తి ఉగ్రవాద ముఠాను పాకిస్థాన్ నుంచి హ్యాండిల్ చేస్తున్నారు. ఇది ఒక ప్యాన్ ఇండియా టెర్రర్ మాడ్యూల్. ఇందులో కీలక వ్యక్తి డానిష్. ఈ ఐదుగురి వయస్సు 20 నుంచి 26 సంవత్సరాల వస్తువులను స్వాధీనం చేసుకున్నాం. పాకిస్థాన్ హ్యాండ్లర్లతో డానిష్ సంప్రదిం పులు జరిపాడు. డానిష్ తర్వాత రెండో కీలక వ్యక్తి ఆఫ్తాబ్. ముంబయికి సమీపంలోని థానేలో ఉంటాడు. మాంసం వ్యాపారం చేస్తాడు. వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని చంపడం అతడి పని."హుజైఫా యమన్‌ను ప్రమోద్ సింగ్ కుష్వాహా, ఢిల్లీ స్పెషల్ సెల్ అదనపు సీపీదేశంలో భారీ ఉగ్ర కుట్రకు ప్రణాళిక రచిస్తుండగా వీరంతా పట్టుబడ్డారని ఢిల్లీ పోలీసులు చెప్పారు. ఉగ్రవాదుల వద్ద స్వాధీనం చేసుకున్న డిజిటల్ పరికరాల నుంచి డేటా సేకరణ జరుగుతోందని తెలిపారు. ఉగ్రవాదులకు అంతర్జాతీ యంగా ఉన్న సంబంధాలపై విచారణ జరుగుతున్నట్టు చెప్పారు.

# ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుఉంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు



ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరఫున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నానివంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్యపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్ధాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్ధాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్ధాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచీచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి.

# ట్రంప్ చెలగాటం.. భారత్‌కు ఇరకాటం

- అమెరికాతో జాగ్రత్తగా ఉండడమే మేలు

**వాషింగ్టన్,సెప్టెంబర్11:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం , తరవాత స్నేహం కోసం అర్రులు చాచడం చూస్తుంటే ఇదంతా ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారని తెలుసుకోవచ్చు. బెదిరించి గుప్పిట్లో పెట్టుకోవడం లేదా మరేదో కారణంగా చూడాలి. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్యకు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు. ఇదంతా ఆపరేషన్ సిందూర్ తరవాత గమనించవచ్చు. మరో రకంగా చెప్పాలంటే ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకునే క్రమంలో చేస్తున్న విన్యాసంగా చూడాలి. ఎందుకంటే ట్రంప్ మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని విదేశీ నిపుణులు సయితం అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్-అమెరికా వాణిజ్య చర్చలు ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా సంక్లిష్టంగా మార్చారు. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదాహరణలు అన్నారు. భారత్‌ను యూరోపియన్ యూనియన్ వ్యతిరేక ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం కావచ్చు. నిజంగానే ఇలాంటి ఒప్పందాలు చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని నిపుణులు చెప్పారు. ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపినా మన ఎగుమతిదారులకు కష్టాలు తప్పవు. భవిష్యత్తులో అమెరికా కుట్రలకు బలి కాకుండా ఉండలేమని కూడా గ్రహించాలి. ఇలాంటి డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు-, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ మనకు జీవన్మరణ సమస్యగా మారుతుందని చూడాలి.



# జ్ఞాన సముపార్జన ముఖ్యం ! (ఆధ్యాత్మికం )

**తిరుమల,సెప్టెంబర్11:** మన జ్ఞానం అందరికీ ఉపయోగపడాలి. ఎందుకంటే మనం సాధించాలనుకొన్న కార్యంలో సన్నిహితులు మనకు సహాయం చేస్తారు. అప్పుడు మన సాధన సులువవుతుంది. జ్ఞానాన్ని సముపార్జించాలి. అదే మనకు మార్గదర్శనం చేస్తుంది. అది మనవరకే కాకుండా నలుగురితో పంచుకోవాలి. నువ్వు ఈ కార్యం సాధించగలవు అంటూ హితులు, మిత్రులు, సహచరులు ధైర్యం చెబితేనే హనుమ సముద్రం దాటి లంకకు చేరి కార్యం సాధించుకొని వచ్చి 'చూశాను సీతను' అనగలిగాడు. మనం ఏదైనా గొప్ప కార్యాన్ని తలపెట్టి పూర్తి చేయాలనుకొంటే మనకో మంచి స్నేహితుడు ఉండాలి. అతడు విమర్శకుడు, మార్గదర్శకుడైతే ఎన్నో మంచి మాటలను ఉపదేశిస్తాడు. అప్పుడు మనం అనుకొన్న సాధన సఫలమై తీరుతుంది. మనందరిలో ప్రత్యేకత ఉంది. కానీ, దాన్ని కనిపెట్టే తీరిక ఓపిక ఉంటే ఏది సాధించడంలోనైనా మనలో ప్రాజ్ఞత వికసిస్తుంది. సూర్యవంశానికి చెందిన భగీరథుడు సగరుడి వారసులకు ఉత్తమ గతులను కలగజేసేందుకు దివిజ గంగను భువికి తెచ్చే మహా ప్రయత్నం చేశాడు. ఈ సాధననే భగీరథ సాధన అన్నారు. ప్రతి మనిషీ అద్భుతంగా జీవించాలని ఆదిశంకరాచార్యులు తరచూ అనేవారట. అలా బతికితే ప్రతి రోజూ సాధనకు మనసు ఉరకలు వేస్తుంది. రాబోయే రోజులన్నీ ఆశాజ్యోతులవుతాయి. ఆదిశంకరులు దేశాన్ని మొత్తం కాలినడకన పర్యటించి తాను తలపెట్టినట్లు నాలుగు పీఠాలను నెలకొల్పగలిగారు. పాశ్చాత్య పురాణాల్లోని నాయకులు కండబలం కలవారు. మన భారతీయ ఇతిహాసాల్లో ధీరులు నైతికంగా ధార్మికంగా బలవంతులు. కండబలం కంటే గుండెబలం మనోబలం శక్తిమంతమైనవి.



# వీసాలపై వెయ్యికళ్ల నిఘా



అమెరికాలోని భారతీయ విద్యార్థుల కదలికలపై నిఘా పెంచిన సంగతి తెలిసిందే. భారత దేశంనుంచి విద్యార్థులు నిజంగా చదువులకోసం వచ్చారా లేదా చట్ట వ్యతిరేకంగా ఏవైనా ఉద్యోగాలు చేస్తున్నారా సరైన అధికారిక పత్రాలతో వచ్చారా వాళ్ల బ్యాంకు లావాదేవీలు ఎలా ఉన్నాయి తదితర అంశాలపై తీవ్రంగా నిఘా కొనసాగుతోంది. అదేవిధంగా ఇప్పుడు తాజాగా హెచ్1బి, ఎఫ్1 వీసాదారుల అనధికారిక సంపాదనపైనా నిఘా పెడుతున్నారు. ఈ మేరకు పన్ను చెల్లింపుదారుల సమాచారాన్ని ఇమిగ్రేషన్ అధికారులకు ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) అందించడం మొదలైంది.పన్నులు చెల్లించిన, దాఖలు చేసిన ఆదాయం కంటే అనధికారిక సంపాదనపైనే పరిశీలించడం ప్రారంభమైంది. దీంతో సైడ్ ఇన్‌కమ్‌పై ఆధారపడే అనేక మంది వలసదారులను అమెరికా నుంచి పంపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అమెరికాలో ఇప్పుడు వలసదారులకు సైడ్ ఇన్‌కమ్‌ను నేరంగా పరిగణించే పరిస్థితి ఏర్పడింది. రాయబార కార్యాలయాలు, పోర్టుల వద్ద ప్రవేశ సమయంలో హెచ్1బి వీసాదారులను ఈ విషయాలపై ప్రత్యేకంగా ప్రశ్నిస్తున్నారు. గతంలో విద్యార్థులుగా ఉన్నప్పుడు అనధికారికంగా ఎలాంటి వ్యవహారాలు సాగించారో ఆరా తీస్తున్నారు. దీనికి తోడు సోషల్ మీడియా వెట్టింగ్ ద్వారా వీసాదారుల ప్రవర్తనను పరిశీలిస్తున్నారు. కొన్ని నెలల క్రితం అమెరికాలో చదువుకుంటున్న విద్యార్థులు తమ యూనివర్శిటీల క్యాంపస్‌ల బయట పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తున్నారన్న అనుమానం ఎక్కువైంది.అమెరికా యూనివర్శిటీల్లో లక్షమందికి పైగా భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరందరిపై నిఘా కొనసాగుతోంది. అమెరికాలో ఎంఎస్ చేసిన తరువాత తాత్కాలిక ఉద్యోగాలు చేసుకోవడానికి (ఇవి కూడా స్కిల్డ్ మాత్రమే) ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఒపిటి) ఇస్తారు. 202324 గణాంకాల ప్రకారం భారతీయ విద్యార్థులు 97,556 మంది ఒపిటి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఒపిటి చేసిన తరువాత ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా మరికొంత కాలం అమెరికాలో ఉండవచ్చు. అయితే ఇప్పుడు అలాంటి అవకాశం కనిపించడం లేదు. ఎంఎస్ పూర్తయిన వెంటనే ఉద్యోగం వస్తే సరేసరి. లేకుంటే మూటాముల్లె సర్దుకుని వెంటనే స్వదేశానికి బయలుదేరక తప్పదు. అమెరికా వెళ్లడంకోసం ఒక్కో విద్యార్థి సగటున రూ. 35 లక్షల నుంచి రూ. 49 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. వీరు అమెరికాలో పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేసి అప్పులు తీర్చగలుగుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒపిటి ఎత్తివేస్తే తమ పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుందని ఆవేదన చెందుతున్నారు. విద్యార్థులు చదువుకోసం కాకుండా వేరే ఉద్యోగాల కోసమో, ఉపాధి కోసమో వచ్చినట్టు తేలితే చిక్కులు తప్పవు. ఇదంతా అమెరికాలోని ఉద్యోగాలు అమెరికా వాళ్లకే (మేడ్ ఎగైన్ గ్రేట్ అమెరికా మాగా) అన్న నినాదం ఊపందుకుంటోంది. అమెరికాలో మొత్తం జనాభాలో 1.5 శాతం వరకు ప్రవాస భారతీయుల ఉనికి కనిపిస్తోంది. అమెరికాలో పుట్టి పెరిగిన అసలైన అమెరికన్లకు దక్కవలసిన ఉద్యోగాలు, పదవులు ప్రవాసీయులకే దక్కుతున్నాయన్న వివాదం ఎక్కువవుతోంది. ఇదే వీసాదారుల పాలిట శాపంగా తయారవుతోంది. హెచ్1బి వీసాల్లో 70 శాతం భారతీయులే పొందుతున్నారని, వీరంతా భారత్ నుంచి వచ్చే మూడో ప్రపంచ ఆక్రమణదారులన్న ద్వేషం జడలు విప్పుతోంది. హెచ్1బి వీసాదారుల్ని కాంట్రాక్టుగా తీసుకుని పనిచేయించుకోవడంతో ఏటా వారికి 80 వేల డాలర్ల నుంచి 1,20,000 డాలర్ల వరకు చెల్లించవలసి వస్తోందని ట్రంప్ ప్రభుత్వం లెక్కలు తీస్తోంది. ఏటా దాదాపు 10,000 మంది హెచ్1బి వీసాదారులతోపాటు 60,000 నుంచి 70,000 మంది విద్యార్థులు అమెరికాకు వస్తుంటారు. వీరిలో 80% కంటే ఎక్కువ మంది యువతరం ఐటి, ఫైనాన్స్‌లో పనిచేస్తున్నవారే ఉంటున్నారు. అమెరికా ఫస్ట్ అన్న ఆశయానికి ఈ హెచ్1బి ప్రక్రియ దెబ్బతీస్తుందని ట్రంప్ అభిప్రాయం. ట్రంప్ మొదటిసారి పాలనలో వీసాలపై ఉన్న అభిప్రాయాలకు ఇప్పటి వైఖరికి తేడా కనిపిస్తోంది. 2017లో బై అమెరికన్, హైర్ అమెరికన్ అన్న సిద్ధాంతానికి వత్తాసు పలికారు. ఫలితంగా 2015 నుంచి హెచ్1బి వీసాల మంజూరు మందగించింది. వీసా తిరస్కరణలు అత్యధికంగా పెరిగాయి.మన దేశంనుంచి అమెరికాకు వెళ్లడానికి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హెచ్1బి వర్క్ పర్మిట్, ఎఫ్1 స్టూడెంట్ వీసా, హెచ్4 డిపెండెంట్ వీసా, హెచ్3 వీసా, 01 వీసా, పి వీసా, ఆర్1 రెలీజియన్ వీసా ఈ విధంగా నాన్ ఇమిగ్రెంట్ వీసాల ద్వారా అమెరికాకు వెళ్తుండటం పరిపాటిగా వస్తోంది. అయితే ఇప్పుడు నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు ఇకపై మరో దేశంలో ఇంటర్వ్యూకు హాజరయ్యే అవకాశం లేదని తాజా నిబంధనలు చెబుతున్నాయి. వీరు తమ స్వదేశంలోనే అమెరికా ఎంబసి, కాన్సులేట్‌లో మాత్రమే ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కోసం షెడ్యూల్ చేసుకోవాలని కొత్త నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. కొవిడ్ సమయంలో భారత్‌లో వీసా అపాయింట్‌మెంట్ కోసం దాదాపు మూడేళ్ల కాలం ఎదురు చూడవలసి వచ్చేది. దీంతో చాలా మంది భారతీయులు థాయ్‌లాండ్, సింగపూర్, జర్మనీ, బ్రెజిల్ వంటి దేశాలకు వెళ్లి త్వరగా వీసాలు పొందేవారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మనేకుర్తి గ్రామంలోభక్త కనక దాస్ విగ్రహం పగలగొట్టిన గుర్తుతెలియని దుండగులు

**దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని మదాసి మదారి కురువలు డిమాండ్**






**ఆలూరు :** ఆలూరు అంబేద్కర్ సర్కిల్ లో మదాసి మాదరి కురువ సంఘం ఆధ్వర్యంలో గుర్తు మానేకుర్తి గ్రామం లో కురువలు ఆరాధ్య దైవం శ్రీ భక్త కనక దాస్ విగ్రహం పగలుకొట్టిన గుర్తుతెలియని దుండగలను వెంటనే అరెస్టు చేయాలనీ ధర్నా చేసి ఆలూరు యస్ఐ మహేబూబ్ బాషా కి వినతి పత్రం అందజేశారు మదాసి మాదరి కురువ సంఘం నాయకులు యస్ కె గిరి కమ్మరచేడు దేవేంద్రప్ప మాట్లాడుతు మానేకుర్తి గ్రామం లో కురువల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనక దాస్ విగ్రహం చెయ్యి పగల కొట్టడం కురువల అందరి మనోభావాలు దెబ్బతినే విదంగా ఉన్నాయి భవిష్యత్ లో ఇలాంటి ఎక్కడ కాకుండా చూడాలని శ్రీ కనక దాస్ విగ్రహం పగలుకొట్టిన వ్యక్తులు వెంటనే అరెస్టు చేసి శిక్షంచాలిని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమం లో దేవేంద్ర అయ్యాలాప్ప మల్లికార్జున మహానంది లింగ నాగేంద్ర మంగన్న చంద్ర ఉలేతప్ప కురువ కులస్తులు ఫల్గొన్నారు

# చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి గిరిజన ప్రాంత ఆసుపత్రిగా గుర్తింపు. ఎమ్మెల్యే రోషన్ కుమార్.



**ఏలూరు జిల్లా :** చింతల పూడి ప్రభుత్వ ఆసుపత్రికి గిరిజన ప్రాంత ఆసుపత్రిగా గుర్తింపుఎమ్మెల్యే రోషన్ కుమార్ గారి చొరవ తో స్పెషాలిటీ వైద్యుల రాకకు మార్గం సుగమం ఈ మేరకు జీవో విడుదల చేసిన ప్రభుత్వం ఈ మేరకు చింత లపూడి కమ్యూనిటీ ఆసుపత్రి సూపర్నెంట్ మరియు వైద్యులు , ఆస్పత్రి అభివృద్ధి మరియుసలహా సంఘం సభ్యులు ఎమ్మెల్యే గారిని దృశ్యాలువ తో ఘనంగా సత్కరించారుచింతలపూడి వంటి మారుమూల ప్రాంతాలకు వైద్యుల కొరతను తీర్చడానికి ప్రభుత్వం మరో ముందడుగు వేసింది చాలాకాలంగా భర్తీ కానీ వైద్యుల పోస్టులను త్వరితగతిన భర్తీ చేయడానికి అధిక వేతనం చెల్లించే విధంగా చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రి జాబితాలో చేర్చారుదాంతో వైద్యులు రాకకు మార్గం సులభతరం కానుంది అంతేకాకుండా ఇచ్చే మందులు ఇతర సౌకర్యాలు, రాయితీ లు లభించనున్నాయి.

# పలకరింపులు.. పరామర్శలు






**చంద్రగిరి :**చంద్రగిరి మండలంలోని వైఎస్ఆర్సీపీ నేతల ఇళ్లకు వెళ్లిన వైఎస్ఆర్సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డిహర్షిత్‌రెడ్డి ఆప్యాయంగా పలుకరిస్తూ.. విషాదం నెలకొన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ముందుగా గంగుడుపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ సానుభూతి పరుడు దేవేంద్రరెడ్డి పందిగుంట కొండమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చా రు. అనంతరం రాయల పురం పంచాయతీ సర్పంచ్ వెంకటయ్య గత కొంత కాలంగా అనా రోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఇంటికి రావడంతో ఆయనను పరామర్శించారు.అలాగే రాయల పురంలో నివాసముంటున్న పలువురు వైఎస్ఆర్సీపీ సానుభూతి పరుల ఇళ్లకు వెళ్లి వారిని కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ పర్యటనలో ఆయన వెంట పార్టీ నేతలు బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, పాకాల చరణ్ రెడ్డి, బి.క్రిష్ణారెడ్డి, ఆర్ఎస్ మస్తాన్, సిద్ధిక్ భాషా విజయకుమార్ రెడ్డి, సూరి, ఈశ్వర్ రెడ్డి, దేవరాజులు రెడ్డి, చిరంజీవిరెడ్డి, భరత్, కత్తిహరి, వాసు, బాలాజీ, అజయ్ అనందయ్యలతో పాటు మరికొంత మంది స్థానికే నాయకులు వున్నారు.

# ధర్మాజీ గూడెం లో పాల వాగు సంఘం కార్యనిర్వాహన కార్యాలయాన్ని ప్రారంభించిన నీటి సంఘం అధ్యక్షులు పోరంపూడి ప్రసాద్



**ఏలూరు జిల్లా :** రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించడమే లక్ష్యమని సాగునీటి సంఘం అధ్యక్షులు మోరంపూడి ప్రసాద్ అన్నారు. సాగు నీరు అందించడానికి కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ మేరకు గురువారం పాలవాగు సంఘ కార్య నిర్వహణ కార్యాలయాన్ని ఆయన గురువారం ప్రారంభించారు .కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మేకల రాధ, మెంబర్స్ ఉప్పలపాటి ఆంజనేయులు, ఉప్పు రాంబాబు, కర్రి సాంబశివరావు, వలసపల్లి నాగేశ్వరరావు , ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ సుధాకర్, నాయకులు గారపాటి సాయి, మోరంపూడి సుబ్రహ్మణ్యం, దేవినేని రమేష్, పాతూరి శ్రీనివాసరావు, గజ్జా వెంకటేశ్వరరావు, చెరువుగట్టు రామ్మోహనరావు , పిల్లల శ్రీనివాస్, కుర్రా సుబ్బారావు, చల్లా నాగబాబు, కొత్తూరి నాగమణి, పరిమి శాంతయ్య, పరసా రాజేశ్వరరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో రోజురోజుకు పెరిగిపోతున్న చెత్త




**శ్రీకాళహస్తి సెప్టెంబర్ 11 :** శ్రీకాళహస్తిలో పట్టణంలో రోజురోజుకు పేరుకు పోతున్న చెత్త కానరాని సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శులు. పట్టణంలో పలుచోట్ల, మురికి కాలువల్లో రోజురోజుకు పేరుకు పోతున్న చెత్త కానరాని సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శులు. గత వైసిపి ప్రభుత్వంలో పట్టణంలో 22 సచివాలయాలు నిర్మించారు. ప్రతి సచివాలయ పరిధిలో ఒక పారిశుద్ధ్య కార్యదర్శిని కూడా నియమించారు. కానీ వారు పారిశుద్ధ్య కార్మికులపై పెత్తనం చేయడం, ఫోటోలు తీసి గ్రూపులో పెట్టడం తప్ప వార్డుల్లో పలుచోట్ల పేరుకుపోతున్న చెత్తను, కాలువలను పూడిక తీశారా లేదా చూడడం లేదు. ప్రతినిత్యం వారు బైక్ సవారీలు తప్ప ఎక్కడ ఏ సమస్య ఉందో ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్న దాకలాలు కూడా లేవు. కానీ వారి పైన ఉన్నతాధికారులు పర్యవేక్షణ కరువుఅవడంతో వారు చేసిందే చట్టం అన్నట్టు తయారవుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా సచివాలయ కార్యదర్శులు తీరు సాగింది. గతంలో పట్టణ ప్రజలకు ఏ ఒక్కరికి కూడా సచివాలయంలో పారిశుద్ధ్య కార్యదర్శి ఉంటాడని తెలియదు. వారి విధులు, వారు ఎన్ని గంటలకు డ్యూటీ కి వెళ్తారు ఎన్ని గంటలకు ఇంటికి వస్తారో కూడా తెలియదు. ఎందుకంటే కొంతమంది పారిశుద్ధ్య కార్యదర్శులు ఇళ్ళకే పరిమితం అవుతున్నారు. మున్సిపాలిటీ లలో పారిశుద్ధ్యం అంటే మొదట గుర్తొచ్చేది పారిశుద్ధ్య సూపర్వైజర్లు (మేస్త్రీలు) మాత్రమే, వారు ప్రజలతో మమేకమై ఏ వార్డులో ఏ సమస్య ఉన్నా వెంటనే ఫోన్ చేసి తెలుపుగానే స్పందిస్తున్నారు. వారి స్పందించకపోతే వారిపై అధికారి శానిటరీ ఇన్స్పెక్టర్ కి ఫోన్ చేసిన స్పందిస్తున్నారు. అంతేకానీ వార్డులలోని ప్రజలకు సచివాలయంలో ఒక పారిశుధ్య సిబ్బంది ఉంటాడు అన్న విషయమే తెలియదు. ఎవరు ఎప్పుడు డ్యూటీ చేస్తారో ఎక్కడ డ్యూటీ చేస్తారో తెలియని పరిస్థితి. అసలు పారిశుద్ధ్య కార్యదర్శులు ఎప్పుడైనా మేము మీ ఇళ్ల వద్ద కాలువల తీకపోయినా, చెత్త ఎత్తడానికి పారిశుద్ధ్య కార్మికుల రాకపోయినా మాకు తెలపండి అని ఏ ఒక్క ఇంటికి వెళ్లి చెప్పరు కదా, వాళ్లే కమిషనర్ లాగా బైక్ స్వారీ చేస్తూ ఉంటారు వీధుల్లో అంతే తప్ప చాలాచోట చెత్త ఉంది దాన్ని మీరు క్లీన్ చేయండి అని చెప్పిన దాఖలాలు కూడా ఎక్కడా లేవు. ప్రభుత్వాలు వారు ఎలా పని చేస్తున్నారు వారి పనితీరు ఎలా ఉంది అనేది తెలుసుకోకుండా ఉత్త పుణ్యానికి వారికి జీతాలు మట్ట చెబుతున్నారని ప్రజలు బాహాటంగానే విమర్శించు కుంటున్నారు. కనీసం వారు వార్డులలో ఉన్న నాయకులకు గానీ, వారి గురించి తెలిసిన వారికి గాని సమాధానం చెప్పడం లేదంటూ పట్టణ ప్రజలు చెప్పకనే చెబుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని వారి విధులు ఏంటో వారు ఏ పని చేయాలో నిత్యం ప్రజల వద్దకు వెళ్లి ఫీడ్బ్యాక్ తీసుకుని అధికారులకు తెలుపవలసిందిగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో పారిశుద్ధ్య మేస్త్రిలు లేకపోతే కాలువలు ఎక్కడ బ్లాక్ అవుతాయి, ఆ బ్లాక్ అయిన కాలువలను ఎక్కడ శుభ్రం చేయించాలి అనేది వారికి తప్ప సచివాలయ సిబ్బందికి తెలియదు. ఉన్నత అధికారులు గమనించి నిత్యం అందుబాటులో ఉన్న పారిశుద్ధ్య మేస్త్రీలను ఏ సమయంలో ఫోన్ చేసినా స్పందించే వారిని వినియోగించుకోవాలి తప్ప, సమాధానం చెప్పని సచివాలయ కార్యదర్శి తో పట్టణంలో రోజురోజుకి పారిశుధ్యం పెరిగిపోతుంది. గతంలో కమీషనరే వచ్చి కొన్ని ఏరియాలను పర్యవేక్షించి అక్కడున్న సానిటరీ మేస్త్రీలకు. చెత్తను శుభ్రం చేయించవలసిందిగా కోరిన వెంటనే, దగ్గరుండి మరి శానిటరీ మేస్త్రీలు చెత్తను ఆ ప్రాంతాల్లో తొలగించారు. కనీసం అప్పుడైనా తిరిగి చూడండి సచివాలయ కార్యదర్శులు, అలాంటి వార్డ్ నమ్మి పారిశుధ్యం అప్పజెప్పితే పట్టణం మురికి కోపం లో కొట్టుమిట్టాడుతుందే తప్ప ఏమాత్రం పారిశుద్ధ్య పనులు జరగవు ఇది గమనించి ఉన్నతాధికారులు పనిచేయని సచివాలయ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, నాయకులు కోరుతున్నారు.

# బెదిరింపులు, తరలింపులు వైసీపీ నాయకులకు తెలిసిన విద్యమాపై నమ్మకం, విశ్వాసం, కృతజ్ఞతతో జనం తరలివచ్చారు పరిటాల సునీత



**అనంతపురం :**సూపర్ సిక్స్ సభ సక్సెస్ పై ఎమ్మెల్యే పరిటాల సునీతవైసీపీ నాయకుల ప్రచారంపై మండి పడ్డారు ప్రకాష్ రెడ్డి నీకు చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి లేదని జిల్లాపై వరాలు కురిపించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు ప్రజల్ని బెదిరించడం. భయపెట్టి సభలకు తరలించుకోవడం వైసీపీ నాయకులకు తెలిసి న విద్య అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె టీడీపీ నాయకులతో కలిసి సూపర్ సిక్స్ సభ విజయవంతం గురించి మీడియా తో మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ఈ సభకు తరలి రావడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వారం రోజుల పాటు శ్రమించి.ఈ సభను విజయవంతం చేశారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి జనం తరలిరావడంతో మా పార్టీలో కూడా ఒక ఆనందం కనిపిస్తోందన్నారు. సభలో పరిటాల శ్రీరామ్ చొరవతో లక్షన్నర మందికి బిస్కెట్లు,పండ్లు, వాటర్ బాటిల్ అందజేయడాన్ని ఆమె అభినందించారు.సుమారు 3లక్షల మందికి పైగా జనం సభకు వచ్చి తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు మద్దతు పలికారన్నారు.ఇది సూపర్ సిక్స్ పై కనిపించిన ఆనందం మాత్రమే కాదని.తమ ప్రభుత్వం రాష్ట్రంలో చేసున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తమ మద్దతు తెలియజేయడమన్నారు.సభ ఇంత సక్సెస్ అయితే గ్రామాల్లో బెదిరించి సభలకు తరలించారని వైసీపీ నాయకులు గ్లోబల్స్ ప్రచారం చేస్తున్నారన్నారు.గతంలో మీ సిద్ధం సభలకు జనాన్ని ఏ విధంగా తరలించారో ప్రజలందరికీ తెలుసునన్నారు. ఎన్నికల కోసం జనాన్ని ఇబ్బంది పెట్టి, పథకాలు రావని బెదిరించి ఆ రోజు సభలు చేసుకున్నారన్నారు. ఈ రోజు ఎన్నికలు లేవు.. అయినా తాము బాధ్యతగా ఇచ్చిన హామీలను నెరవేర్చామని చెప్పేందుకే ఈ సభనిర్వహించామన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు అందుకుంటున్న జనం.. తాము స్వచ్ఛంధంగా సభకు వస్తామని చెప్పారన్నారు. ముఖ్యంగా మహిళలు భారీ స్థాయిలో ఈ సభకు వచ్చి..తమ సంతోషాన్ని పంచుకున్నారన్నారు.సభ జరుగుతున్నంత సేపు మహిళల్లో చెప్పలేని ఉత్సాహం కనిపించిందన్నారు. ఇదే వేదిక మీద ఆటో డ్రైవర్లకు 15వేల ఆర్థిక సాయం ప్రకటించడంపై కూడా ఆమె హర్షం వ్యక్తం చేశారు. తోపు ప్రకాష్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు జిల్లాకు ఎందుకొస్తున్నారని అడిగారని.. ఆయన బుధవారం నాటి సభలో జిల్లా పై వరాల జల్లు కురిపించారన్నారు. అత్యంత కీలకమైన పేరూరు, బీటీపీ ప్రాజెక్టులను ఈ ఏడాదిలోనే చేపడుతామని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఇది జిల్లా రైతులకు చాలా సంతోషం కలిగించే అంశం అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం బ్లూ ప్రింట్ రెడీ చేసామని చెప్పడంతో పాటు రాయలసీమలో నీటి సమస్య తీర్చే విధంగా ప్రాజెక్టులన్నీ చేపడుతున్నామన్నారు. మా పై విమర్శలు చేసే ముందు అసలు మీ పార్టీ ఉణికి ఎక్కడ ఉందో ఒకసారి చూసుకోవాలన్నారు. మరోసారి చంద్రబాబు గురించి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పవన్ కళ్యాణ్ అచ్చం నాయుడు లను బావిలో దూకమంటూ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. బావిలో దూకాల్సింది వారు కాదని.నువ్వు దూకితే రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే సునీత అన్నారు

# చిట్వేల్ మండలంలో రైతుల అవగాహన కార్యక్రమం





**చిట్వేల్ :**చిట్వేల్ మండలంలోని రాజకుంట, చిట్వేల్ గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ G. సుధాకర్ పాల్గొని రైతులకు నానో ఎరువులు, జీవన ఎరువులు, ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా అవగాహన కల్పిం చారు.రైతులు కేవలం రసాయన ఎరువులపై ఆధారపడకుండా, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట పంటలు, జీవన ఎరువులను వాడితే పర్యావరణాన్ని కాపాడుతూ అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. జనుము, పిల్లి పెసర, జీలగలు వంటి పచ్చిరొట్ట పంటలు వేసుకోవడం ద్వారా 25% వరకు ఎరువుల వినియోగం తగ్గుతుందని తెలిపారు.అలాగే, నానో యూరియా, నానో డి ఏ పి వాడకం ద్వారా ఎరువుల వృథా తగ్గి మొక్కలకు అవసరమైన పోషకాలు సమర్థవంతంగా అందుతా యని వివరించారు. రైజోబియం, అజోల్లా, అజోస్పిరిల్లమ్ వంటి జీవన ఎరువులు వాడితే వాతావరణ నత్రజని మొక్కలకు అందుతుందని, దీంతో రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని తెలిపారు.ప్రకృతి వ్యవసాయంలో ఘన జీవామృతం, బీజామృతం వాడటం ద్వారా రసాయన ఎరువుల వినియోగం తగ్గి అధిక దిగుబడులు సాధ్యమని వివరించారు. యూరియాను సమతుల్య మోతాదులో వాడాలని, అధిక మోతాదులో వాడితే చీడపీడలు పెరుగుతాయని రైతులను హెచ్చరించారు. మండలంలో యూరియా కొరత లేదని, పంట నమోదు చేసుకున్న రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. యూరియాను అక్రమంగా నిల్వ చేయడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి గూడెం నాటు సారా తయారీ దారుల దుకాణాలపై ప్రొఫెషనల్ ఎక్సైస్ అధికారులు దాడులు




**ఏలూరు జిల్లా :**ఏలూరు జిల్లా.డి వై కమిషన్ ర్ ప్రొహిబీష న్ అండ్ఎక్సైజ్ ఏలూరు మరియు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబీషన్ అండ్ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు వారి ఆదేశాల మేరకు, సిహెచ్ అజయ్ కుమార్ సింగ్ అసిస్టెంట్ ప్రొఫెషన్ %డ% ఎక్సైజ్ సూపర్డెంట్, ఎన్ఫోర్స్మెంట్, ఏలూరు వారి ఆధ్వర్యంలో యాక్షన్ ప్లాన్ లో భాగంగా చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం గ్రామం లోనాటు సార తయారీ అమ్మకాలు నిల్వలపై దాడులు జరిపి .ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి పది లీటర్లు నాటు సారాయిని, స్వాధీన పరుచుకున్నారు..టీ నర్సాపురం మండలం టీ నర్సాపురం గ్రామంలో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి ఆమె వద్దనుండి రెండు లీటర్ల నాటుసారయి ని పట్టు కున్నాం సప్లై దారుని పై కూడా కేసు నమోదు.పట్టుబడ్డ వ్యక్తుల యొక్క పేర్లు వివరములు
1.వడిత్య. దావీదు రాజు తండ్రి భద్ర రావు,నాగిరెడ్డిగూడెం
2.భూక్యా. జ్యోతి భర్త లేటు ప్రభాకర్ రావు నాగిరెడ్డిగూడెం3. నూతి సత్యవతి భర్త పోతురాజు మెట్టగూడెం టి నరసాపురం4. నూతి. లక్ష్మణ్ రావు s/z దుర్గ రావు, టీ. నరసాపురం. నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు సారాయి తాగటం వల్ల అమ్మటం వలన రవాణా చేయటం వల్ల తయారు చేయటం వలన జరిగే నష్టాలు వివరించి వారందరినీ సారాయిని గ్రామం నుండి తరిమి వేయాలని సూచించిన అధికారులు.ఈ దాడుల్లో ఏలూరు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది,ఏలూరు ఈస్. టి. ఎఫ్,ఎస్ ఐ వారి సిబ్బంది ఎస్సై భీమడోలు సిబ్బంది ఏఎస్ఐ ఏలూరు వారి సిబ్బంది ఎస్సైలు చింతలపూడి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లు, ఒక ట్రాక్టర్ పట్టివేత:



**నారాయణపేట్ జిల్లా** / కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమయంలో టాస్క్ ఫోర్స్, కోస్గి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి కోస్గి శివారులో రెండు టిప్పర్లను, ఒక ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి టిప్పర్ డ్రైవర్ లు 1)టి.వంశి, 2) శ్రావణ్ మరియు ట్రాక్టర్ డ్రైవర్ మధు రెడ్డి ల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బాల రాజు తెలిపారు.కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ తెలిపారు.

# నర్సప్ప గూడలో కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ

**మండల అధ్యక్షులు జంగా నరసింహ**



**షాద్ నగర్ సెప్టెంబర్ 11:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ ఆధ్వర్యంలో గురు వారం నాడు నర్సప్పగూడ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగా నరసింహ హాజరై 51 మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్ల కాలంలో టీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని అలాగే రేషన్ కార్డులు ఇవ్వలేదని, మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి చూపించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ నిరటి రవీందర్ గ్రామ అధ్యక్షులు జగ్గ శేఖర్ నిరటి శివ కుమార్ , నీరటి రవి, నరేందర్ అశోక్, చందన్, యాదయ్య, మల్లేష్, బాలరాజ్, రవి కావాలి లింగం హిళలు తదితరులు పాల్గొన్నారు.

# పనులు త్వరగా పూర్తిగా చేయాలి



**నారాయణపేట్ జిల్లా** / దసరా లోపు హ్యాండ్లూమ్ ఎక్సలెన్స్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సెంటర్ ఆఫ్ హ్యాండ్లూమ్ ఎక్సెన్స్ సందర్శించి రివ్యూ చేయడం జరిగింది. బ్యాలెన్స్ పనులు తొందరగా కంప్లీట్ చేయవలసినదిగా ఆదేశించడం జరిగినది. ఇందులో టీజీ ఎంఎస్ ఐడీసీ ఈఈ , రతన్ కుమార్ ఓ ఎస్ డి టెస్కో హైదరాబాద్ మరియు శ్రీలత టెస్కో హైదరాబాద్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ శ్రీ డి. బాబు, సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ మహబూబ్నగర్ మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టి డబ్ల్యూ జె ఎఫ్ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**తలకొండ పల్లి:**టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలను విజయ వంతం చేయడానికి ఈనెల 26న మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కందుకూరు మండలంలోని శుభం గార్డెన్లో నిర్వహించే బహిరంగ సభ కరపత్రాన్ని గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా తన నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతిరోజు జర్నలిస్టులు ప్రచురించే వివిధ సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులను నేతలను మేల్కొల్పుతూ పరిష్కారం చేయడంలో వారి పాత్ర వెలకట్టలేమని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో నా వంతుగా ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు చంద్రశేఖర్, అమంగల్ బ్లాక్ సమన్వయ కమిటీ అధ్యక్షులు యూనుసు, సమన్వయ కమిటీ ఉపాధ్యక్షులు కాడిగే. చంద్రకుమార్, బ్లాక్ అధ్యక్షులు దరువుల. శంకర్, గౌరవ అధ్యక్షులు రాచాలపల్లి నరసింహ,ఉపాధ్యక్షులునాయకులు చప్పిడి తిరుపతి, పీసీసీ సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,అమన్ గల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ యాటా గీత నరసింహ, వైస్ చైర్మెన్ గూడూరు భాస్కర్ రెడ్డి,వెంకటరెడ్డి, అంబేద్కర్ రిస్ట్ జి.సుధాకర్,లు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి

**ప్రముఖ నాయకుడు నూకల నరేష్ రెడ్డి విగ్రహం ఆవిష్కరణ ఆహ్వాన పత్రం అందజేత నూకల అభినవ్ రెడ్డి**



**మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, పురుషోత్తమై గూడెం గ్రామంలో ప్రముఖ నాయకుడు నూకల నరేష్ రెడ్డి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం సెప్టెంబర్ 23, 2025 (మంగళవారం) ఉదయం 10:45 గంటలకు ఘనంగా నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు, హెచ్ఆర్సీ మాజీ చైర్మన్ ఆర్. సురేందర్ రెడ్డి విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రాన్ని నూకల నరేష్ రెడ్డి కుటుంబ సభ్యులు సహోదరుడు ఎన్.వి.ఆర్.ఎన్. రెడ్డి, కుమారులు నూకల అనిరుధ్ రెడ్డి, నూకల అభినవ్ రెడ్డి %-% హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసన సభ్యులు రామచంద్రనాయక్ ని మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంలో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ నరేష్ రెడ్డి తన జీవితం మొత్తం ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారు. ఆయన పేరు ఎప్పటికీ స్మరణీయంగా ఉంటుంది. ఆయనను స్మరించుకుని ఏర్పాటు చేసిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ప్రజలకు స్ఫూర్తినిస్తుంది అని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు, మండల మాజీ సర్పంచులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల కరపత్రం విడుదల

**చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11.** ఈనెల 26వ తేదీన కందుకూరులో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు జరగనున్నాయి. మహాసభల సందర్భాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ డివిజన్ టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు గురువారం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యే చేతులమీదుగా మహాసభల కరపత్రాన్ని విడుదల చేయించారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మైలార్దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల కరపత్రం విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ నేషనల్



కమిటీ సభ్యులు బి. దేవేందర్,డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అలమనేటి గోపాల్,ఇలిటం బుచ్చన్న ,ఉపాధ్యక్షులు ఇలిటం ప్రభాకర్,మాజీ అధ్యక్షులు కలాల్ సుదర్శన్, సలహాదారు కోళ్ల యాదయ్య, ప్రచార కార్యదర్శి ఆర్ . జ్ఞానేశ్వర్, సహాయ కార్యదర్శులు పి. యాదగిరి, మద్దూరు శ్రీనివాస్, సతీష్ బాబు,



ఎం. శ్రీనివాస్, పి. విక్రమ్ కుమార్, విజయ్, సుధీర్ కుమార్, అనిల్ కూమార్, పి . శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ జి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నివేదిక సమర్పించాలి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**మేడారం జాతర కు సంబంధించిన పనులు భక్తులు సంతృప్తిగా అమ్మవార్లను దర్శించుకునేలా ఏర్పాట్లు చేయుటకు అన్ని శాఖల అధికారులు జయింట్ ఇన్స్పెక్షన్ చేసి వారం లోగా నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు**

**ములుగు జిల్లా** :గురువారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని మేడారం ఐటిడిఎ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్ పి శబరిష్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఆర్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ డబ్ల్యూ ఎస్, రెవిన్యూ, ఫారెస్ట్, పోలీస్, విద్యుత్, శాఖల అధికారులు జయింట్ ఇన్స్పెక్షన్ చేసి వారం లోగా నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రతి శాఖకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయేట్లు పనులు క్షేత్ర స్థాయిలో ప్రారంభించెట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు గతంలో జరిగిన మహా మేడారం జాతర




అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు మేడారం సంబంధ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు సంబంధిత అధికారులు మేడారం లో క్షేత్ర స్థాయిలో ఉండాలని పనుల పురోగతి పై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని అన్నారు. విధులు కేటాయించబడిన ఎఇ, డిఇలు మేడారంలోనే ఉండి, పనులు చేపట్టాలని, ఈఈలు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం క్షేత్ర సందర్శన చేసి, పనుల



పురోగతిని పర్యవేక్షించాలన్నారు. మేడారం జాతరకు సుమారు కోటి యాభై లక్షల పైగా భక్తులు రానున్నట్లు అంచనా ఉన్నట్లు, వన దేవతల పండుగ, వనంలో పండుగ, చుట్టూతా వనం, ప్రక్కనే వన్య ప్రాణులు కాబట్టి, వనాన్ని, వనంలోని ప్రాణులను కాపాడుకొనే దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ఈ ఓ వీరస్వామి , జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ ద్వారా రైతులకు యూరియా అందిస్తున్నాం

**మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్ , ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, తహసిల్దార్ క్రిష్ణవేణి, ఏవో వీరాసింగ్, తదితరులతో కలిసి సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్న యూరియా కార్యక్రమాన్ని పరిశీలించారు,ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో యూరియా సరఫరాకు సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయుటకు పకడ్బందీ చర్యలు తీసుకొని ప్రతి ఒక రైతుకు యూనియన్ అందించడం జరుగుతుందని మరిపెడ క్లస్టర్ కు సంబంధించి రైతుల వివరాలు సేకరించి అందుకు అనుగుణంగా యూరియాను పంపిణీ చేస్తున్నామని రైతులు ఎలాంటి ఆందోళన



చెందాల్సిన అవసరం లేదన్నారు,ఈరోజు అబ్బాయి పాలెం, తాళ్ల ఊకళ్ళు, ఇంకం పహాడ్, ఎల్లంపేట, ఉల్లేపల్లి, తదితర గ్రామాల సొసైటీలకు పంపిణీ చేయడం జరిగిందని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని యూరియా కావలసినంత ప్రభుత్వము నుండి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, రైతుల వివరాల ఆధారంగా వ్యవసాయ శాఖ అధికారులు సహకార శాఖ అధికారులు పకడ్బందీ ప్రణాళికలతో ప్రతి ఒక రైతుకు యూరియా అందెందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారన్నారు, రోజువారి వచ్చే యూరియా వివరాలు సమాచారం రైతులకు అందిస్తూ ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకున్నాం జరుగుతుందని, కేంద్రాలలో త్రాగునీరు టెంటు చైర్స్ సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు, యూరియా తీసుకుంటున్న రైతు యొక్క అభిప్రాయాలను సేకరించి అందుకు అనుగుణంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రజా ప్రతినిధులను దూసిస్తే సహించేది లేదు

**ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(JAC)జిల్లా చైర్మన్ దబ్బకట్ల.సుమన్**

**ములుగు** :తాడ్వాయి మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల జయింట్ యాక్షన్ కమిటీ సమా వేశానికి మలకం.రాధిక అధ్యక్షత వహించారు ఈయొక్క సమా వేశానికి జిల్లా జాక్ చైర్మన్ దబ్బకట్ల.సుమన్ ముఖ్య అతిథిగా హాజరై దేశ అత్యున్నత న్యాయస్థానంలో తెలంగాణా రాష్ట్ర భద్రాచలం MLA తెల్లం.వెంకట్రావు మాజీ ఎంపీ సోయం. బాబురావు లు లంబాడీలు తెలంగాణ రాష్ట్రంలో అసలైన గిరి జనులు కాదు చట్ట బద్ధంగా గుర్తించబడలేదు వారిని ST జాబితానుండి తొలగించి అసలైన ఆదివాసీ గిరిజనులకు న్యాయం చేయాలని ఆదివాసీ ప్రజా ప్రతినిధులు వేసిన పిటిషన్ పరిశీలియించిన సుప్రీంకోర్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను లంబాడీలను ఏప్రాతిపదికన ST



జాబితాలో చేర్చారు వాటియొక్క ఆధారాలు కోర్టుకు సమర్పించాలని నోటీస్ లు పంపించిన నాటి నుండి నేటి వరకు లంబాడీ ప్రజలు ప్రతినిధులు ఆదివాసీ MLA ల మీద విషం కక్కుతూ దూసిస్తున్నారని లంబాడీలు సుప్రీంకోర్టులో న్యాయ బద్ధంగా ఎదుర్కోలేకనే సోయి లేని సోయం బాబురావు తెలివి లేని తెల్లం వెంకట్రావు అని వారికి ఇష్టం వచ్చినట్లు పబ్లిక్ మీటింగులలో ప్రెస్ మీట్ లలో మాట్లాడు తున్నారని లంబాడీలకు దమ్ముంటే చట్ట బద్దంగా న్యాయ బద్దంగా మేము గిరిజనులమే అని నిరూపించుకోవాలని అన్నారు లంబాడీలు తప్పుడు మాటలు ఆపకపోయిన వారియొక్క పద్ధతి మార్చుకోకపోతే ఆదివాసీ ప్రజల ఆగ్రహానికి గురౌతారని మా ఆదివాసీ ప్రజా ప్రతినిధులను ఏమాత్రం కించపర్చిన సహించేది లేదని మాయొక్క ఏజెన్సీ ప్రాంతంలో ఏ ఒక్క లంబాడీలను తిరగనివ్వమని హెచ్చరించారు ఈ సమావేశంలో మహిళ జాక్ చైర్మన్ చేలా.శమంతకమణి, పలక. గంగ,పునేం. నిర్మల, ఈసం.స్వరూప,నాగమణి ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా గంగుల రంజిత్ జన్మదిన వేడుకలు నిర్వహించారు



**మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ.మున్సిపాలిటీలో .సీతారాంపురం కాల్నీ చెందినగా గంగుల శ్రీహరి-గంగుల మల్లమ్మ (పాపులాల్ హాస్పిటల్) చిన్న కుమారుడు గంగుల రంజిత్ బుధవారం రోజున కేక్ కటింగ్ చేయించి ఘనంగా జన్మదిన వేడుకలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ. మరెన్నో జరుపు కోవాలని కష్టసుఖాలు తోడుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఎల్లవేళలా ఇలానే ఉంటూ ఈ స్నేహాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నాము ఈకార్యక్రమంలో. గంగుల వెంకటేష్ జమ్ముల సునీల్ జినక శేఖర్ అనంతగిరి శ్రీకాంత్ అనంతగిరి శ్రావణ్ నీరుడు మనోజ్. అనంతగిరి చరణ్ అనంతగిర. కళ్యాణ్ అనంతగిరి కీర్తన పాల్గొన్నారు

# మేడారం జాతర కు రెండో పంట నష్ట పరిహారం మంజూరు చేసిన మంత్రి సీతక్క గారికి ప్రత్యేక ధన్యవాదములు

**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు పులి గోపాల్**



**ములుగు జిల్లా** :మేడారం జాతర రెండో పంటకు నష్ట పరిహారం మంజూరు చేసిన పంచాయతీ రాజ్ మరియు గ్రామినాభివృద్ధి శాఖ మంత్రి ధనుసరి సీతక్క గారికి ప్రత్యేక ధన్యవాదములు అని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు పులి గోపాల్ తెలిపారు ఈరోజు ఊరట్టం గ్రామపంచాయతీ లో మాట్లాడుతూ చాలా సంవత్సరం ల నుండి ప్రతి జాతరకు మేడారం, రెడ్డిగూడెం, ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు,కాల్వపల్లి నార్లపూర్ రైతుల భూముల ను ప్రభుత్వం భక్తుల సౌకర్యాలు అయినా బస వాహనాల పార్కింగ్ కోసం ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వకుండా బలవంతంగా తీసుకునే వాళ్ళు రైతుల కు ఉన్న ఈ సమస్య ని ఇటీవలే మేడారం పర్యటనకు వచ్చిన మంత్రి సీతక్కతో కొంతమంది రైతులు వివరించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి అని కోరడంతో వెంటనే రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి ములుగు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చారు సుమారుగా 1000 మంది రైతులకు 1500 నుండి 2000 ఎకరాల భూమికి నష్టపరిహారం వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఈ ప్రాంతం రైతులు అందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు

# అభివృద్ధి లో భాగస్వామ్యులు కావాలి : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు




**మహబూబ్నగర్ జిల్లా:** ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ నగరం లోని పాత మోతినగర్ లో గల హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో నూతనంగా 10 లక్షల రూపాయల ముడా నిధులతో నిర్మిస్తున్న దేవాలయ షెడ్ మరియు ప్రహరీ గోడ నిర్మాణపు పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన హనుమాన్ దేవాలయం లోని మూల విరాట్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, పట్టణ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, నాగరాజు , శ్రీకాంత్ , రాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నల్ల బెల్లం గంజాయి నిషేధిత అంబర్ గుటక.పూర్తిగానియంత్రించాలి

**మరిపెడ ఎస్సైకి పలు అక్రమ వ్యాపారాల సిపిఐ పార్టీ తరపున మెమోరండం**
**సిపిఐ మరిపెడ మండలం కార్యదర్శి మారగాని బాలకృష్ణ**



**మరిపెడ:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని 49. గ్రామ పంచాయతీలు ఆవాసం తండాలలో మరిపెడ మున్సిపాలి టీ లో నల్ల బెల్లం వ్యాపారం గంజాయి నిషేధిత అంబర్ గుటక పలు అక్రమ వ్యాపారాలు జోరుగా కొనసాగుతున్నందు వలన దీనిపై మరిపెడ ఎస్సై పోలీస్ సిబ్బంది నిఘా ఉంచి పూర్తిగా అక్రమ వ్యాపారాలను నివారించాలని అదేవిధంగా యువతను వారి యొక్క ఉజ్వల భవిష్యత్తును చెడు వ్యసనాలకు బానిసై వారి యొక్క జీవితాలను మధ్యలోనే కోల్పోవడం జరుగుతుంది ఈ వ్యాపారాలు చేస్తున్న కొంతమంది వ్యక్తులు ఈ ప్రాంతం వారే కాబట్టి వారిపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రజల భవిష్యత్తు కోసం మరిపెడ మండల అభివృద్ధి కోసం యువత భవిష్యత్తు కోసం పలు అక్రమ వ్యాపారాలను చేసే వ్యక్తుల పైతక్షణమే పిడి యాక్ట్ నమోదు చేసి భవిష్యత్తులో ఇలాంటి వ్యాపారాలు మరిపెడ లో పూర్తిగా నివారించాలని సిపిఐ మరిపెడ మండల సమితి తరపున పలు డిమాండ్లతో కూడుకున్న వినప త్రాన్ని మరిపెడ ఎస్సై 2 కోటేశ్వరరావుకి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నీలి కుర్తి గ్రామ పార్టీ కార్యదర్శి అనపర్తి సత్యం మరిపెడ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న యుగేందర్ బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలోని అంగన్వాడి స్కూల్ కి కుర్చీలు అందజేత



**గార్ల** :మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ముత్తి తండా అంగన్వాడి స్కూల్ కు రూన్ వాల్ వీరన్న కు స్నేహితుడు నూతల పాటి సంపత్ కు స్కూల్ సదుపాయాల గురించి వివరించగా విజ్ఞప్తి మేరకు దాత నూతలపాటి సంపత్ (పూల్లూరు) ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చారు. పిల్లల కోసం కుర్చీలు – పలకలు – బోర్డు మరియు బలపం మొదలైన వస్తువులు గిరిజన సంఘం ఆధ్వర్యంలో అందించడం జరిగింది. సంపత్ సొంత ఊరు పుల్లూరు కాని ఉద్యోగరీత్యా మలేషియాలో ఉంటున్నాడు. ముత్తి తండా గ్రామ ప్రజలు మరియు అంగన్వాడీ టీచర్, ఆయాలు సంపత్ కు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అంగన్వాడి టీచర్ పార్వతి, ఆయా చంద్రావతి, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్, రునువాల్ వీరన్న.మరియు.గర్భిణీలు,బాలింతలు,పిల్లలు గ్రామ పెద్దలు బానోతు బద్రునాయక్, రూన్ వాల్ రాజేష్ ,మమత,రజిని,బిందు తదితరులు పాల్గొన్నారు

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం: జిల్లా ఎస్పీ




**నారాయణపేట్ జిల్లా** / మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. నేరుగా సంప్రదించలేని వారు షి టీమ్ 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# గురువు కోసం విద్యార్థిగా మారిన ఆంగ్ల ఉపాధ్యాయుడు




**నారాయణపేట్ జిల్లా** / నారాయణపేట్ జిల్లా కొల్లంపల్లి గ్రామంలో జరిగిన,సంఘటన,చాలామంది విద్యార్థులకు తమ చిన్ననాటి పాఠశాల నాటి జ్ఞాపకాలు ఎప్పటికీ పదిలంగా ఉంటాయి. నాటి గురువుల యొక్క తరగతులను గుర్తు చేసుకుంటూ ఉంటారు వారి తరగతులు మళ్లీ వింటే బాగుండు అనుకుంటారు. అలాంటి సన్నివేశం కొల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగింది భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రవికుమార్ ఉద్యోగం చేరిన కొత్తలో జడ్పీహెచ్ఎస్ పెద్ద జట్టంలో విధులు నిర్వహించారు. బోధన నచ్చి.సమయం వచ్చి.ఆ సమయంలో తన విద్యార్థి గోపాల్ 9వ తరగతి చదువుతూ ఉండేవాడు. తర్వాత తన విద్యార్థి గోపాల్ కు ఎస్జీటీ ఉద్యోగం తర్వాత అనంతరం ఏడాది క్రితం జరిగిన ప్రమోషన్లలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా చేరాడు. ఈరోజు ఇంగ్లీష్ సబ్జెక్టు కాంప్లెక్స్ సమావేశం ఉండడంతో గోపాల్ కొల్లంపల్లి పాఠశాలకు వెళ్లాడు. విరామ సమయంలో అక్కడ పనిచేస్తున్న తన చిన్ననాటి గురువు రవికుమార్ క్లాస్ వినాలనిపించి కాసేపు విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు పాఠాలు వినడం జరిగింది. అనంతరం విద్యార్థులతో తన చిన్ననాటి గురువు అయిన రవికుమార్ సార్ గురించి అనుభవాలను పంచుకున్నారు చాలా రోజుల తర్వాత క్లాసులో కనిపించిన తన విద్యార్థి గోపాల్ ని చూసి తన గురువు రవికుమార్ సంతోషం వ్యక్తంచేశాడు.

# గ్రామపంచాయతీ వర్కర్స్ కు మూడు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలి టంగుటూరి నరసింహారెడ్డి

**పెండింగ్ వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడనాడాలి బుద్ధుల జంగయ్య**



**షాద్ నగర్ సెప్టెంబర్11:** గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లేడు చౌదరిగూడా మండల సమితి ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు మూడు నెలలపెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు మోరీలు రోడ్లు వీధులన్నీ శుభ్రపరుస్తూ చాకిరీ చేస్తున్న వాళ్ల శ్రమను గుర్తించి వారికి నెలనెలావేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడనాడాలని వాళ్లు ప్రశ్నించారు వారికి సబ్బులు లేవు నూనెలు లేవు బూట్లు డ్రెస్సులు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు వారితో వ్యక్తి చాకిరి చేయిస్తుంది ప్రభుత్వమని ప్రశ్నించే వాళ్లకు శ్రమకు తగ్గ వేతనాలు లేవు ఏ కష్టం చేయకుండా ఫ్యాన్ కింద కూర్చొని డైరెక్షన్ చేసే వారికి మాత్రం నెలనెలా వేతనాలు ఇస్తున్నారని ఇదెక్కడి న్యాయమని వారు విమర్శించారు దసరా పండుగ దగ్గరి కి వస్తుందని పండుగ సందర్భంగా వారికి వేతనాలు ఇవ్వకపోతే పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయని వెంటనే వారి పరిస్థితులను అర్థం చేసుకొని మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేసి వర్కల్ రా అకౌంట్ లో జమ చేయాలని దానితో పాటు గ్రామపంచాయతీలలో దోమల మందు ఈగల మందు రిపోర్టర్ ఏపీయాలని దసరా పండుగ బోనస్ కూడా గ్రామ పంచాయతీ కార్మికులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు లేని యెడల ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు సమస్యలతో కూడిన విన్నత్ పత్రాన్ని ఏపిఓ హనుమంత్ రెడ్డి గారికి ఇవ్వడం జరిగిందని వారు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూని యన్ చౌదరిగూడా మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం వీరేష్ జి రమేష్ కారో బార్ రమేష్ యాదగిరి తిరుమలేష్ రాము శంకర్ పంచాయతీ కార్మికులు పాపయ్య జంగయ్య చిన్నమ్మ పార్వతమ్మ బాలమ్మ రాములమ్మ సరళ నర్సమ్మ బి కే ఎం యు మండల నాయకులు వెన్న చట్టి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కంకర లోడుతో వస్తున్న ట్రాక్టర్ బోల్తా

**-అధ్వాన్నంగా జక్లేర్ చెరువు కట్ట రహదారి.**
**-గుంతలమయమైన రోడ్డుతో ప్రయాణం అంటేనే భయం.**
**-ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు.**
**-మంత్రి జర జక్లేర్ చెరువు కట్ట రహదారిపై దృష్టి సారించాలి.**
**-సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్..**




**నారాయణపేట్ జిల్లా :** పరిధిలోని జక్లేర్ చెరువు కట్టపై రహదారి అద్వాన్నంగా మారి ప్రమాదాలు సంభవి స్తున్నాయని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సామాజిక కార్య కర్త బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ రహదారిపై అడుగడుగునా గుంతలు పడడంతో ప్రయాణికులు ప్రయాణించాలంటేనే భయపడుతు న్నారని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాహనదారులు వాహనా లను నడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రహదారిపై నుంచే అంతరాష్ట్ర రహదారికి వెళ్లాల్సి వస్తుందని అనునిత్యం వివిధ రకాల వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయని ప్రజల ప్రాణాల%శీ%టే అధికారులకు, పాలకులకు లెక్క లేదా అని ఆయన ప్రశ్నించారు.ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే గాని స్పందించరా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు మారుతున్న ఈ రోడ్డు మరమ్మత్తుకు మాత్రం నోచుకోవడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.నాయకులు గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తామంటూ ఎన్నికల సమయంలో హామీలు ఇస్తారు, తీరా అధికారంలోకి రాగానే హామీలు మరుస్తారని ఆయన ఎద్దేవ చేశారు.ఇప్పటికైనా ఈ రోడ్డు సమస్యపై మంత్రి,జిల్లా ఉన్నతాధికారులు,పాలకులు దృష్టి సారించి చెరువు కట్టపై బీటీ రోడ్డు నిర్మించి ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని మహేష్ గౌడ్ కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగింది

**ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తా**
**ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన చౌదరిగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అమృత**





**శంషాబాద్, సెప్టెంబర్ 11:** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగిందని చౌదరిగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అమృత అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయు రాలుగా అమృత పనిచేస్తున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా ప్రకటించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు శంషాబాద్ మండలం నుండి ఐదుగురు ఎంపిక అయ్యారు. అందులో నుండి చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలలో పనిచేయు అమృత ఎస్ జి టీ టీచరు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు అమృత మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థుల తీర్చి దిద్దడానికి నిరంతరం కృషి చేస్తానని సమాజంలో విద్యార్థులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. తనకు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో నూతన ఎల్ హెచ్ పి ఎస్ మిటీల ఎన్నిక

**త్వరలోనే అన్ని గ్రామ, మండల కమిటీల నియామకం**



**తలకొండ పల్లి :**తాలుక స్థాయి కమిటీ నియామకం నియామకం చేసుకొని 20వేల మంది బంజారాలతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తాం అని దశరథ్ అన్నారు..కడ్తాల్ మండలంలో ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఉమ్మడి మైసిగండి పరిధిలోని నాలుగు గ్రామపంచాయతీలలో ఎల్ హెచ్ పిఎస్ గ్రామ కమిటీ నియామక ప్రక్రియ జరిగింది. మండల స్థాయి బంజారా నాయకులతోసహా ఈ కమిటీ లో ని పాల్గొన్నారు. ఈ కమిటీలో మైసిగండి గ్రామపంచాయతీ నుండి ఎల్ హెచ్ పిఎస్ గ్రామ అధ్యక్షుడిగా రామావత్ ప్రవీణ్ కుమార్ నాయక్, గానుమర్ల తండా గ్రామపంచాయతీ నుండి జర్పుల కిషన్ నాయక్, పెద్దవేములోని బాయి తండా నుండి కొర్ర శ్రీను నాయక్, గడ్డమీది తండా నుండి సభావట్ శ్రీను నాయక్ ఎన్నికయ్యారు. వారితోపాటు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎల్ హెచ్ పి ఎస్ గ్రామ కమిటీల ఎన్నికల తర్వాత మండల స్థాయి కమిటీలు ఎన్నిక చేసుకొని తర్వాత తాలూకా స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకొని తాలూకా స్థాయిలో 20000 మంది బంజారాలతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సభకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు రానున్నారని తెలిపారు బంజారా బిడ్డలు ఎవరికంటే తక్కువ కాదని బంజారాలను చిన్నచూపు చూస్తున్న కొంతమందికి రాబోయే స్థానిక ఎన్నికల్లో బంజారాల సత్తా చూపిస్తామని తెలిపారు అదేవిధంగా అంచలంచలుగా ఎదుగుతున్న నన్ను కొంతమంది కంకణం కట్టుకొని దుష్ప్రచారం చేస్తూ అనగదొక్కాలని చూస్తున్నా వ్యక్తికి ఏ పార్టీ వారైనా సరే ఒడ గొట్టి తీరుతామని హెచ్చరించారు రాబోవు కాలంలో భవిష్యత్తు తరాలు బహుజన వాదానిదేనని తెలిపారు రాబోవు కాలంలో బంజారా సోదరులు ఏక తాటిపై వచ్చి బంజారాల కోసం పార్టీలకు అతీతంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు తాలుకలో 35% బంజారా బిడ్డల ఓట్లు ఉన్నాయని బంజారా బిడ్డలు ఎవరికి అనుకుంటే వాళ్లే ఎమ్మెల్యేలు అవుతారని సూచించారు కావున మనం కలిసికట్టుగా పని చేయాలని బంజారా సోదరులకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ శ్వేతా భూనాథ్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఉప సర్పంచ్ శారద పాండు రమణ నాయక్ నాయకులు శ్రీను లక్ష్మణ్ నాయక్ సోమ్లా నాయక్ భీమ నాయక్ మోతిలాల్ రాజు రాజశేఖర్ జగన్ తేజు హరి నాగేష్ బన్సీలాల్ రమేష్ గణేష్ సరియా రవి దత్తు మల్లేష్ శ్రీకాంత్ రాజేష్ నరేష్ గోపాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బ్యాటర్‌ను వెనక్కి పిలిచిన సూర్య



:క్రికెట్‌లో క్రీడాస్ఫూర్తి అనే పదం తరచూ తెరపైకి వస్తుంటుంది. మైదానంలో హుందాగా ప్రవర్తించడం, ప్రత్యర్థికి మరో అవకాశం ఇవ్వడం ద్వారా కొందరు ఆటగాళ్లు ఆదర్శంగా నిలుస్తారు. తాజాగా భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ క్రీడాస్ఫూర్తిని చాటుకున్నాడు. ఆసియా కప్(2025)లో యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో మిస్టర్ 360 అప్పీల్‌ను వెనక్కి తీసుకొని అభిమానుల మనసులు గెలుచుకున్నాడు. అసలేం జరిగిందంటే. .?పదిహేడో సీజన్ ఆసియా కప్‌లో దుబాయ్‌లోని ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా భారత్, యూఏఈ తలపడ్డాయి. టాస్ గెలిచిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రత్యర్థిని బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. యూఏఈ ఇన్నింగ్స్ 13 ఓవర్లో శివం దూబే బంతి అందుకున్నాడు. క్రీజులో ఉన్న జునైద్ సిద్దిఖీ మూడో బంతిని ఆడబోయి మిస్ అయ్యాడు. అయితే.. అతడు క్రీజు అవతల ఉండడం గమనించిన వికెట్ కీపర్ సంజూ శాంసన్ రెప్పపాటులో బంతిని వికెట్లకు గురి చూసి కొట్టాడు. దాంతో, భారత ఆటగాళ్లు అప్పీల్ చేశారు. ఔటా? నాటౌటా? అనేది తేల్చడం కోసం థర్డ్ అంపైర్ రివ్యూ పరిశీలించాడు. బిగ్ స్క్రీన్ మీద జునైద్ ఔట్ అని ప్రకటించాడు అంపైర్.కానీ, యూఏఈ బ్యాటర్ మాత్రం తాను పరుగెత్తే సమయంలో దూబే టవల్ కింద పడిన విషయాన్ని అంపైర్ దృష్టికి తీసుకెళ్లాడు. ఈ విషయంపై ఫీల్డ్ అంపైర్‌తో మాట్లాడిన సూర్య.. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ అప్పీల్‌ను వెనక్కి తీసుకున్నాడు. అయినా సరే.. కాసేపటికే సిద్ధిఖీని దూబే డకౌట్‌గా పెవిలియన్ పంపాడు. కుల్దీప్ యాదవ్ నాలుగు వికెట్లు.. దూబే మూడు వికెట్లు తీయడంతో యూఏఈ జట్టు 57 పరుగులకే కుప్పకూలింది.అనంతరం బ్యాటింగ్ ఆరంభించిన భారత్ 4.3 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(30), శుభ్‌మన్ గిల్(19 నాటౌట్)లు ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపిస్తూ బౌండరీలతో విరుచుకుపడ్డారు. దాంతో, మరో 93 బంతులు ఉండగానే టీమిండియా విజయం సాధించి టోర్నీలో ఘనంగా బోణీ కొట్టింది.

# నష్టపరిహార సెస్సు రాష్ట్రాలను నిండా ముంచిన మోదీ సర్కారు




న్యూఢిల్లీ,: వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)తో దేశ పరోక్ష పన్నుల వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అయితే ఈ ఒక్క పన్నుతోనే రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలూ కుదేలయ్యాయంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. రాష్ట్ర స్థాయిలోని 9 పన్నులను, జాతీయ స్థాయిలోని 8 పన్నులను మొత్తంగా 17 పన్నులను కలిపి మోదీ సర్కారు జీఎస్టీని తీసుకొచ్చింది. 2017 జూలై 1 నుంచి ఇది దేశవ్యాప్తంగా అమల్లోకి రాగా.. దీనివల్ల రాష్ట్రాలు కోల్పోయిన ఆదాయానికిగాను పరిహారం కూడా ఇస్తామని చెప్పింది. ఇలా వచ్చినదే జీఎస్టీ నష్టపరిహార సెస్సు. కానీ దీనివల్ల రాష్ట్రాలకు జరిగిన మేలు సంగతి దేవుడెరుగు.. కేంద్ర ప్రభుత్వానికి మాత్రం కాసుల పంటే పండింది.ఇదీ సంగతి..జీఎస్టీతో రాష్ట్రాలకు వాటిల్లుతున్న ఆదాయ లోటును భర్తీ చేసేందుకు నష్టపరిహార సెస్సును కేంద్ర ప్రభుత్వం తీసుకురాగా.. ఈ రెవిన్యూ లాస్ గణనకు 2015-16 ఆర్థిక సంవత్సరాన్ని బేస్ ఇయర్‌గా నిర్ధారించారు. ప్రతీ రాష్ట్రానికీ ఇదే వర్తిస్తుంది. ఈ క్రమంలోనే 2015-16లో జీఎస్టీలో విలీనం చేసిన 9 రాష్ట్ర స్థాయి పరోక్ష పన్నుల వార్షిక వృద్ధిరేటు ఆధారంగా నష్టపరిహార మొత్తాన్ని ఏటా 14 శాతంగా నిర్ణయించారు. ఐదేండ్లపాటు (2017 జూలై 1 నుంచి 2022 జూన్ 30 వరకు) నష్టపరిహార సెస్సును కొనసాగించాలని తీర్మానించారు. ఈలోగా జీఎస్టీ వసూళ్లు పెరిగి అంతా సర్దుకుంటుందన్నది కేంద్రం ఆలోచన. అయితే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ ఇటీవల విడుదల చేసిన అధ్యయనం ప్రకారం 2018-19 నుంచి 2023-24 మధ్య రాష్ట్రాల ఆదాయంపై జీఎస్టీ ప్రభావాన్ని మూల్యాంకనం చేస్తే..దేశంలోని 18 ప్రధాన రాష్ట్రాల్లో 6 మాత్రమే ఒ క్కొక్క ఏడాది మెరుగైన ఆదాయాన్ని ఆర్జించగలిగాయి. 2018-19లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు బేస్‌లైన్ రెవిన్యూ షేర్‌ను అందుకున్నాయి. 2023-24లో కేవలం హర్యానానే దీన్ని సాధించింది. మహారాష్ట్ర మాత్రం 6 ఆర్థిక సంవత్సరాల్లో 2020-21 మినహా మిగతా 5 ఏండ్లు మెరుగైన ఆదాయాన్ని పొందింది. కరోనా, లాక్‌డౌన్‌ల దృష్ట్యా ఆ ఒక్క ఏడాది రాష్ట్ర ఆదాయం అనుకున్నంత స్థాయిలో రాలేదు. 2015-16తో పోల్చితే 2023-24లో 6 రాష్ట్రాలు మాత్రమే తమ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో రాష్ట్ర జీఎస్టీ (ఎస్‌జీఎస్టీ) వాటాను ఎకువగా చూపించగ లిగాయి.ఆర్బీఐ నుంచి అప్పులుజీఎస్టీ నష్టపరిం హారం చెల్లింపులపై కేంద్రం మాటమార్చిన నేపథ్యంలో రుణాల సమీకరణలో భాగంగా ఒక్కో రాష్ట్రం విడివిడిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)ను సంప్రదించడం మొదలుపెట్టాయి. దీంతో పాలనాపరంగా సంక్లిష్ట పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్రాల తరఫున ఆర్బీఐ నుంచి రూ.2.7 లక్షల కోట్లను కేంద్ర ప్రభుత్వమే రుణంగా తీసుకున్నది. 2020-21లో రూ.1.1 లక్షల కోట్లు, 2021-22లో రూ.1.6 లక్షల కోట్ల రుణాలను పొందింది. అయితే ఈ అప్పులను రాష్ట్రాలే తీర్చాల్సి ఉంటుందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) చెప్పడం గమనార్హం. రూ.6 లక్షల కోట్ల సెస్సు ఎక్కడ?కారణాలు ఏమైనా ఆర్బీఐ నుంచి తీసుకున్న అప్పులను తామే చెల్లిస్తామని కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ మేరకు 2022 జూన్ 24న జీఎస్టీ చట్టంలో సవరణల్ని కూడా చేసింది. ఈ క్రమంలోనే 2026 మార్చి 31దాకా జీఎస్టీ నష్టపరిహార సెస్సును పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే 2023-24లో కొన్ని రాష్ట్రాలు జీఎస్టీ నష్టపరిహార బకాయిలను అందుకున్నాయి. అయితే సెస్సును పొడిగించి మూడున్నరేండ్లు గడిచినా ఆర్బీఐ నుంచి తెచ్చిన రూ.2.7 లక్షల కోట్ల రుణాన్ని కేంద్రం పూర్తిగా తీర్చలేకపోయింది. మరోవైపు ఇదే సమయంలో జీఎస్టీ నష్టపరిహార సెస్సు ద్వారా కేంద్రం రూ.6.1 లక్షల కోట్లను వసూలు చేయడం గమనార్హం. బడ్జెట్ సాక్ష్యం. మరి ఈ సొమ్మంతా ఏమైంది? అన్న ప్రశ్నకు సమాధానాలు మాత్రం లేవు.చివరగా..జీఎస్టీ విధానంలో తాజా సవరణలతో..

# భారత్ పాక్ మ్యాచ్‌కు తగ్గిన డిమాండ్



దుబాయ్: చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ అంటే టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడుపోతాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఈ రెండు జట్లు తొలిసారిగా తలపడనుండడంతో.. డిమాండ్ భారీగా ఉంటుందని ఆదివారం జరిగే ఇండో-పాక్ మ్యాచ్ టికెట్లు ఇంకా అందుబాటులో ఉండడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. హైవోల్టేజ్ మ్యాచ్‌కు డిమాండ్ తగ్గడానికి అధిక ధరలే కారణమని తెలుస్తోంది. రెండు సీట్లకు రూ. 10,000 అన్నింటికంటే తక్కువ. వీఐపీ రాయల్ బాక్స్‌లో జతకు రూ. 2,30,700, స్కైబాక్స్ టికెట్ రూ. 1,67,851గా నిర్ణయించారు. ప్లాటినం రూ. 75,658, గ్రాండ్ లాంజ్ రూ. 41,153 లాంటి మధ్య శ్రేణి టికెట్లు కూడా సగటు ప్రేక్షకుడికి అందుబాటులో లేవు.

## టీమిండియా మ్యాచ్‌లలో కనిపిస్తున్న ఈ బ్యూటీఫుల్ లేడీ ఎవరు




అఫ్గానిస్థాన్‌కు చెందిన వజ్మా అయుబి అనే 28 ఏళ్ల సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, బిజినెస్ ఉమెన్ ఇటీవల క్రికెట్ ఫ్యాన్స్ దృష్టిని ఆకర్షించింది. 2022లో జరిగిన ఆసియా కప్ సమయంలో స్టేడియంలో ఆమె ఫోటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. క్రికెట్ పట్ల ఆమెకున్న ఆసక్తి, కెమెరా ముందు ఆమె ప్రదర్శించిన ఆత్మవిశ్వాసం అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అప్పటి నుంచి ఆమె అఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టుకు అత్యంత ముఖ్యమైన అభిమానిగా నిలిచింది.భారత జట్టుతో ప్రత్యేక అనుబంధంవజ్మా అఫ్గానిస్థాన్ జట్టుకు అభిమాని అయినప్పటికీ, భారత క్రికెట్ బహిరంగంగా చాటుకుంది. ఆసియా కప్ 2023లో భారత్, బంగ్లాదేశ్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా, ఆమె విరాట్ కోహ్లీ జెర్సీని ధరించింది. ఈ జెర్సీపై కోహ్లీ ఆటోగ్రాఫ్ కూడా ఉంది. ఈ చిత్రం సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఆమెకు మరింత పాపులారిటీ వచ్చింది.ఆఫ్ఘనిస్తాన్ నుంచి దుబాయ్?కు ప్రయాణంవజ్మా అయుబి అఫ్గానిస్థాన్‌లోని కుందుజ్ ప్రావిన్స్‌లో పుట్టినా, ఆమె చిన్నతనం అమెరికాలో గడిచింది. ప్రస్తుతం ఆమె దుబాయ్‌లో నివసిస్తున్నారు. అక్కడ రియల్ ఎస్టేట్, ఫ్యాషన్ రంగంలో వ్యాపారాలు నిర్వహిస్తుం న్నారు. వజ్మా స్థిరమైన, నైతిక ఫ్యాషన్‌ను ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా, ఆమె క్రిప్టో, ఆస్తులలో కూడా పెట్టుబడి పెడుతుంది.సామాజిక కార్యకర్త, ఎన్జీఓలతో అనుబంధంవజ్మా కేవలం ఒక సోషల్ మీడియా ఇన్?ఫ్లూయెన్సర్ మాత్రమే కాదు, ఆమె ఒక సామాజిక కార్యకర్త కూడా. వజ్మా ఎందుకు ట్రెండింగ్‌లో ఉంది?ఆమె స్టైలిష్ జీవనశైలి, క్రికెట్ పట్ల ఆమెకున్న అభిమానం, భారత క్రికెటర్లకు మద్దతు ఇవ్వడం వల్ల ఆమె నిరంతరం వార్తల్లో నిలుస్తుంది. వజ్మా అయుబి కేవలం ఒక క్రికెట్ అభిమాని మాత్రమే కాదు, కార్యకలాపాలలో కూడా ఆమెకు ప్రత్యేక స్థానం ఉంది. క్రికెట్ ప్రపంచంలో ఆమె పేరు లక్షలాది మంది అభిమానుల మధ్య ప్రసిద్ధి చెందింది.

# గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా



డబ్బు అర్జెంట్‌గా అవసరమైనప్పుడు మనకు టక్కున గుర్తుకొచ్చేది లోన్. వ్యాపారస్థుల నుంచి మొదలు సామాన్యుల వరకు ఎప్పుడో ఓసారి లోన్ తీసుకోవడం కామన్. లోన్స్‌లో చాలా రకాలు ఉన్నాయి. అయితే పర్సనల్ లోన్, హోమ్ లోన్ వంటి రుణాలు పొందాలంటే మంచి సిబిల్ స్కోర్ తప్పనిసరి. కొన్నిసార్లు సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నా అధిక వడ్డీకి లోన్స్ ఇస్తుంటారు. ఎటువంటి సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా సులభంగా లోన్ ఇచ్చేది గోల్డ్ లోన్. అవును మార్కెట్‌లో బంగారం విలువను బట్టి, బ్యాంకులు 65 నుంచి 75 శాతం వరకు లోన్ ఇస్తాయి. ఈ లోన్‌ను 3 నెలల నుంచి 4 సంవత్సరాల వరకు తిరిగి చెల్లించే అవకాశం ఉంటుంది. బ్యాంకులు, లోన్ మొత్తం, తిరిగి చెల్లించే వ్యవధిని బట్టి వడ్డీ రేట్లు మారుతూ ఉంటాయి. చాలా బ్యాంకులు 0.50% నుంచి 1% వరకు ప్రాసెసింగ్ ఫీజును వసూలు చేస్తుంటాయి.తక్కువ వడ్డీకే గోల్డ్ లోన్ అందించే బ్యాంకులు:

పంజాబ్ నేషనల్ బ్యాంక్ : ఈ బ్యాంకు 8.35శాతం నుంచి వార్షిక వడ్డీ వసూల్ చేస్తుంది. లోన్ అమౌంట్, కాలపరిమితిని బట్టి వడ్డీ విధిస్తుంది.సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: వార్షిక వడ్డీ రేటు 7.90శాతం నుంచి 8.90శాతం వరకు ఉంటుంది. ఇది చాలా తక్కువ వడ్డీ రేటుగా చెప్పవచ్చు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: ఏడాదికి 8.75శాతం నుంచి 9.05శాతం వార్షిక వడ్డీ రేటును విధిస్తుంది.బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర: ఈ బ్యాంకులో వార్షిక వడ్డీ రేటు 8.30శాతం నుంచి ప్రారంభమవుతుంది. తీసుకున్న మొత్తం, చెల్లించే కాలపరిమితిని బట్టి వడ్డీ మారుతుంది.ఫెడరల్ బ్యాంక్: ఈ బ్యాంకులో వార్షిక వడ్డీ రేటు 8.50శాతం నుంచి మొదలవుతుంది.యూకో బ్యాంక్: వార్షిక వడ్డీ రేటు 8.75శాతం నుంచి 9.15శాతం వరకు ఉంటుంది.కెనరా బ్యాంక్: 8.75శాతం నుంచి వడ్డీ రేటు మొదలవుతుంది.ఇతర బ్యాంకుల వడ్డీ రేట్లు:యాక్సిస్ బ్యాంక్: 8.75శాతం నుంచి 17శాతం వరకు.ఐసీఐసీఐ బ్యాంక్: 9.15శాతం నుంచి అత్యధికంగా 18శాతం వరకు.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్: 9.30శాతం నుంచి 17.86శాతం వరకు.బ్యాంక్ ఆఫ్ బరోడా: 9.40శాతం వడ్డీని వసూలు చేస్తుంది. కోటక్ మహీంద్రా బ్యాంక్: 10.56శాతం వడ్డీ.ఇండస్‌ఇండ్ బ్యాంక్: 10.83% నుంచి 16.28% వరకు.ఆర్థికంగా ఇబ్బందులు పడినప్పుడు, గోల్డ్ లోన్ ఒక సురక్షితమైన, వేగవంతమై ఆప్షన్‌గా నిలుస్తుంది. తక్కువ వడ్డీతో ఈ రుణాలు అందించే బ్యాంకులు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. లోన్ తీసుకునే ముందు, అన్ని బ్యాంకుల్లో వడ్డీ రేట్లు, ఇతర ఛార్జీలను సరిపోల్చుకోవడం మంచిది.


# అమ్మాయిలు అదే జోరు

## సూపర్-4లో కొరియాపై భారత్ గెలుపు



మహిళల ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత హాకీ జట్టు జోరు కొనసాగుతోంది. టోర్నీలో ఒక్క ఓటమి కూడా కూడా లేకుండా గ్రూప్ దశను టాపర్‌గా ముగించిన మన అమ్మాయిల బృందం.. సూపర్-4లోనూ అంతేదీటుగా విజృంభిస్తోంది. బుధవారం జరిగిన సూపర్-4 తొలి పోరులో భారత్ 4-2తో కొరియాను చిత్తు చేసింది. భారత జట్టులో వైష్ణవి (2వ), సంగీతా కుమారి (33వ), లాల్‌రెమ్సియామి (40వ), రుతుజ (59వ) తలో గోల్ సాధించారు. కొరియా తరపున యుజిన్ కిమ్ (33వ, 53వ) రెండు గోల్స్ చేసింది. భారత్ తమ రెండో మ్యాచ్‌ను గురువారం చైనాతో ఆడనుంది. నాలుగు జట్లు తలపడే సూపర్-4లో తొలి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్ చేరతాయి.

# స్వల్పంగా పెరిగిన బంగారం స్వల్పంగా తగ్గిన వెండి ధర



మన దేశంలో బంగారం ధరలు అంతర్జాతీయ పరిమాణాలు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. అంతేకాదు బంగారం చాలా సంవత్సరాలుగా ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా ఒక అద్భుతమైన రక్షణగా ఉంది. పెట్టుబడిదారులు బంగారాన్ని ఒక ముఖ్యమైన పెట్టుబడిగా ఎక్కువగా చూస్తున్నారు. గత కొంతకాలంగా పసిడి ధరలు పై పైకి చేరుకున్నాయి. నేను సైతం అంటూ వెండి ధరలు బంగారం బాటలోనే పయనిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 11వ తేదీ) గురువారం తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాలతో సహా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో పసిడి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో గురువారం ధరలు ఎలా ఉన్నాయంటే%ౌ%హైదరాబాద్ లో పసిడి ధర బుధవారం వలెనే గురువారం కూడా స్వల్పంగా పెరిగింది. హైదరాబాద్‌లో ఈరోజు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 10మేర పెరిగి రూ. 1,10,519లకు చేరుకుంది. ఈరోజు గ్రాముకు 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 10మేర పెరిగి రూ. 82,890లకు చేరుకుంది. ఇవే ధరలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రధాన నగరాలైన వరంగల్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, పొద్దుటూరులో కూడా కొనసాగుతున్నాయి.దేశంలోని ప్రధాన నగరాల్లో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 1,01,460గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,670 లుగా ఉంది.బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,490గా ఉంది 10 గ్రాముల బంగారం ధర 24 క్యారెట్ల ధర రూ.1,10,720 లకు చేరుకుంది.దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 1,10,520 లుఉండగా.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.రూ.1,01,310గా కొనసాగుతోంది. ఇవే ధరలు చెన్నై , కోల్‌కతా , బెంగళూరు, కేరళ వంటి ప్రధాన నగరాల్లో కూడా కొనసాగుతున్నాయి.ఈ రోజు వెండి ధర ఎలా ఉన్నదంటే.. బంగారం తర్వాత వెండి కొనుగోలుకి ఆసక్తిని చూపిస్తారు. వెండిని ఆభరణాలు, నాణేలు వంటి వాటి తయారీ కోసమే కాదు రసాయనిక చర్యలలో ఉత్ప్రేరకంగా కూడా ఉపయోగిస్తున్నారు. మరోవైపు వెండిపై పెట్టుబడి పెట్టడం సురక్షితం అని భావిస్తున్నారు. దీంతో వెండి ధరలు కూడా రెక్కలు వచ్చాయి. అల్ టైంకి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు వెండి ధర సెప్టెంబర్ 11 వ తేదీ గురువారం ఎలా ఉందో తెలుసుకుందాం.. ఈ రోజు హైదరాబాద్ లో కేజీ వెండి ధర1,39,900 లకు చేరుకుంది. విజయవాడ, ప్రొద్దుటూరు, రాజమహేంద్రవరంలో ఇవే ధరలు ఉండగా.. దేశ రాజధాని ఢిల్లీ లో రూ.1,29,900లుగా ఉంది.

# వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ సెమీస్‌లోకి పూజా రాణి



వార్సా: ఇండియన్ బాక్సర్ పూజా రాణి ప్రపంచ చాంపియన్‌షిప్ పోటీల్లో పతకాన్ని ఖాయం చేసుకున్నది. మహిళల 80 కేజీల విభాగంలో ఆమె సెమీఫైనల్లోకి ప్రవేశించింది. దీంతో పూజా రాణికి మెడల్ దక్కడం అనివార్యం కానున్నది. క్వార్టర్స్‌లో పోలాండ్ క్రీడాకారిణి ఎమిలియా కోటెర్స్‌కాను చిత్తు చేసి పూజా విజయాన్ని నమోదు చేసింది. ఈ పోటీల్లో తొలి రౌండ్‌లో 34 ఏళ్ల పూజాకు బై దక్కింది. అయితే అనుభవం ఉన్న పూజా.. క్వార్టర్స్‌లో టీనేజర్ ఎమిలియాపై 3-2 తేడాతో విక్టరీ సొంతం చేసుకున్నది. గురువారం రాత్రి ఈ బౌట్ జరిగింది. 80 కేజీల విభాగంలో ఫైట్‌ను నాన్ ఒలింపిక్ వెయిట్ కేటగిరీగా భావిస్తారు. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మొత్తం 12 మంది బాక్సర్లు ఈ కేటగిరీలో పోటీపడుతారు.ఈ పోటీల్లో ఇప్పటికే రెండు మెడల్స్ ఖాయం అయ్యాయి. జాస్మిన్ లాంబోరియా, నుపుర్ షీరాన్ బాక్సర్లకు మెడల్స్ దక్కనున్నాయి. ఆ ఇద్దరు కూడా సెమీస్‌లోకి ప్రవేశించారు. పురుషుల కేటగిరీలో భారత్‌కు తీవ్ర నిరాశ ఎదురైంది. అభినాశ్ జామ్వాల్ 65 కేజీల విభాగంలో క్వార్టర్స్‌లో ఓడారు. గత ఏడాది జరిగిన వరల్డ్ చాంపియన్‌షిప్ టోర్నీలో మహిళల విభాగంలో ఇండియాకు నాలుగు స్వర్ణ పతకాలు దక్కాయి. నీతూ ఘూంగాస్, నిఖ్కత్, లవ్లీనా బోర్గోహెయిన్, సావేతి బోరా ఇండియాకు పతకాలను అందించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బిగ్ బాస్ హౌజ్‌నుండి బయటకు వెళ్లనున్న తొలి కంటెస్టెంట్ ఎవరో తెలుసా



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 మొదటి వారం నామినేషన్ ప్రక్రియ బుధవారం నాటికి పూర్తయింది. సాధారణంగా సోమవారం ఎపిసోడ్‌లోనే నామినేషన్స్ పూర్తి చేస్తారు. కానీ ఈసారి నామినేషన్ ప్రక్రియ బుధవారానికి పొడిగించడంపై ఆడియన్స్ మధ్య చర్చ జరుగుతోంది. దీనిపై బిగ్ బాస్ టీం ఎలాంటి క్లారిటీ ఇవ్వకపోవడం గమనార్హం. ఈ సీజన్‌కి స్పెషల్ యాంగిల్‌గా "సెలబ్రిటీ %జం% కామన్ మ్యాన్" కాన్సెప్ట్ తీసుకొచ్చారు. ఇందులో కామన్ పార్టిసిపెంట్స్‌కి "ఓనర్స్", సెలబ్రిటీలకు "టెనెంట్స్" అనే టైటిల్స్ ఇచ్చారు. టెనెంట్స్ ఓనర్స్‌కి పనులు చేయాలి, వంట చేసేయాలి, గృహపనుల్లో పాల్గొనాలి అనే గేమ్ ప్లాన్‌లో భాగంగా హౌస్‌లో ఆసక్తికరమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. బుధవారం నాటికి పూర్తయిన నామినేషన్స్ ప్రకారం, టెనెంట్స్ తరపున అంతా నామినేట్ అయ్యారు. సెలబ్రిటీలలో భరణిని మినహాయింపు చేయగా, మిగతా అందరూ ఈ వారం ఎలిమినేషన్ రిస్క్‌లో ఉన్నారు. కామన్ మ్యాన్ నుండి ఓనర్స్ కేటగిరీలో డిమాన్ పవన్ ఒక్కడే నామినేట్ అయ్యాడు. మొత్తంగా తొలి వారం నామినేట్ అయినవారు ఎవరనేది చూస్తే.. సంజన, రీతు చౌదరి, తనూజ, సుమన్ శెట్టి, ఫ్లోరా షైనీ, శ్రష్టి వర్మ, రాము రాథోడ్, ఇమ్మాన్యుయెల్, డిమాన్ పవన్. అయితే ప్రస్తుతం ప్రేక్షకుల్లో ఎక్కువగా సంజన గురించే చర్చిస్తున్నారు. ఇప్పటివరకు వచ్చిన మూడు ఎపిసోడ్స్‌ను బట్టి చూస్తే, ఆమె ప్రవర్తన కొంత మంది హౌస్‌మేట్లలో అసహనం రేకెత్తిస్తోంది. ముఖ్యంగా బాత్‌రూమ్ డ్యూటీ విషయంలో మెంటర్ కళ్యాణ్‌కు సంజన తీరుపై చిరాకు రావడం, అలాగే ఎగ్ వివాదంలో ఆమె నిర్లక్ష్యంగా స్పందించడం ఆమెపై నెగెటివిటీ వచ్చేలా చేస్తుంది. ఈ పరిణామాల నేపథ్యంలో, ఆడియన్స్ ఓటింగ్‌లో సంజన ఫైనల్ ప్లేస్‌లో ఉన్నట్లు సమాచారం. గతంలో బిగ్ బాస్ కన్నడ సీజన్ 1లో ఆమె రెండో వారమే ఎలిమినేట్ అయిన సంగతి గుర్తు చేస్తున్నారు అభిమానులు. ఈ సారి తొలి వారమే హౌజ్ నుండి బయటకు వస్తుందని పక్కాగా చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# నువ్వు యాక్షన్ హీరో అయిపోయావు



తమిళ నటుడు శివకార్తికేయన్ పై ప్రశంసల వర్షం కురిపించారు అగ్ర కథానాయకుడు రజనీకాంత్‌ఏ ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శివకార్తికేయన్ నటించిన చిత్రం 'మదరాసి' ఈ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ని సొంతం చేసుకుంది. అయితే తాజాగా ఈ సినిమాను వీక్షించిన రజనీకాంత్ చిత్రబృందాన్ని, ముఖ్యంగా శివకార్తికేయన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అయితే రజనీకాంత్ ప్రశంసలపై శివకార్తికేయన్ స్పందిస్తూ ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. నా ఆరాధ్య దైవం, నా తలైవర్ సూపర్‌స్టార్ రజనీకాంత్ సార్ నుంచి 'మదరాసి' సినిమాకు ప్రశంసలు అందుకున్నాను. తలైవర్ నా సినిమా చూసి మై గాడ్, ఎక్సలెంట్. ఏం పెర్ఫార్మెన్స్! ఏం యాక్షన్. సూపర్ సూపర్ ఎస్కే. నాకు చాలా నచ్చింది. నువ్వు యాక్షన్ హీరో అయిపోయావు. గాడ్ బ్లెస్, గాడ్ బ్లెస్ అంటూ దీవించాడని శివకార్తికేయన్ రాసుకోచ్చాడు. ఈ చిత్రంలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా, విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్ కీలక పాత్రల్లో నటించారు.

# ఇది కదా మహేష్ బాబు రేంజ్ అంటే



సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలకే కాదు, యాడ్స్‌కి కూడా ఓ బ్రాండ్ వాల్యూని తీసుకువచ్చే స్టార్ అని మరోసారి నిరూపితమైంది. పాన్ ఇండియా స్థాయి నుంచే కాదు, పాన్ వరల్డ్ స్థాయిలో గుర్తింపు పొందేందుకు రాజమౌళితో సినిమా చేస్తున్న మహేష్ బాబు యాడ్స్ పరంగానూ తన సత్తా చాటుతూనే ఉన్నాడు. అభి బస్ అనే ఆన్లైన్ బస్ టికెట్ బుకింగ్ యాప్‌కి మహేష్ బాబు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ యాప్‌కి మహేష్ బ్రాండ్ అంబాసిడర్ అయిన తర్వాత, సంస్థ విక్రయాల్లో అమోఘమైన వృద్ధి నమోదైంది. తాజాగా అభి బస్ సుధాకర్ రెడ్డి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, మహేష్ బాబు మా బ్రాండ్ అంబాసిడర్‌గా జాయిన్ అయ్యే ముందు రోజుకు సుమారు 3,000 టికెట్లు మాత్రమే అమ్మేవాళ్లం. ఆయన వచ్చాక అదే గణాంకం రోజుకు 20,000 టికెట్లు దాటి పోయింది. బ్రాండ్ విలువను అమితంగా పెంచిన వ్యక్తి మహేష్ బాబే" అని ప్రశంసలు కురిపించారు. మహేష్ బాబు అభి బస్‌కి చాలా సంవత్సరాల క్రితమే బ్రాండ్ అంబాసిడర్‌గా జాయిన్ అయ్యారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆయన కొనసాగుతున్నారు. అంటే మహేష్ మీద కంపెనీకి ఉన్న నమ్మకం దీని ద్వారా స్పష్టమవుతుంది. ఇదిలా ఉండగా, మహేష్ బాబు ప్రస్తుతం ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతోన్న బిగ్ బడ్జెట్ యాక్షన్ అడ్వెంచర్ మూవీలో నటిస్తున్నారు. షూటింగ్ వేగంగా కొనసాగుతుండగా, ఈ సినిమా కోసం కేవలం ఫ్యాన్స్ మాత్రమే కాకుండా సినిమా ప్రియులు మొత్తం ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా, పలువురు హాలీవుడ్ స్టార్స్ కూడా కీలక పాత్రలలో కనిపించి సందడి చేయనున్నారు. ఈ సినిమాకి సంబంధించి ఇటీవల కొన్ని పిక్స్ బయటకు రాగా, అందులో మహేష్ బాబు లుక్ అందరిని ఆశ్చర్యపరిచింది. ఈ మూవీ మహేష్ కెరీర్‌లో బెస్ట్ మూవీ కానుందని అంటున్నారు.

# ఏందీ అమ్మడు ఈ క్రేజ్



బాలీవుడ్ ఇండస్ట్రీని ఓ ఊపు ఊపేసింది. స్పెషల్ పాటలతో యువతను ఆకట్టుకుంది. అందం, అభినయంతో కట్టిపడేసింది. 51 ఏళ్ల వయసులోనూ ఈ అమ్మడు హవా ఏమాత్రం తగ్గడం లేదు. ఇంతకీ ఆ బ్యూటీ ఎవరంటే.. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ మలైకా అరోరా. అటు గ్లామర్.. ఇటు వ్యాపారరంగాల్లోనూ సత్తా చాటుతుంది. మలైకా అపార్ట్ మెంట్ లోఖండ్‌వాలాలోని రన్‌వాల్ ఎలిగంటే అనే హై-రైజ్ సొసైటీలోని 15వ అంతస్తులో నివసిస్తుంది. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ మలైకా అరోరా. అటు గ్లామర్.. ఇటు వ్యాపాం రంగాల్లోనూ సత్తా చాటుతుంది. మలైకా అపార్ట్‌మెంట్ లోఖండ్‌వాలాలోని రన్‌వాల్ ఎలిగంటే అనే హై-రైజ్ సొసైటీలోని 15వ అంతస్తులో నివసిస్తుంది. మలైకా 2018లో ఆ ఫ్లాట్‌ను రూ.3.26 కోట్లకు కొనుగోలు చేసింది. గత ఏడు సంవత్సరాలలో, ఆ ప్రాంతంలోని ఆస్తుల విలువ పెరిగింది, దీని వలన ఆమె దానిని రూ.5.3 కోట్లకు అమ్మగలిగింది. మలైకా 2018లో ఆ ఫ్లాట్‌ను రూ.3.26 కోట్లకు కొనుగోలు చేసింది. గత ఏడు సంవత్సరాలలో, ఆ ప్రాంతంలోని ఆస్తుల విలువ పెరిగింది, దీని వలన ఆమె దానిని రూ.5.3 కోట్లకు అమ్మగలిగింది. ఈ డీల్ కోసం రిజిస్ట్రేషన్ 21 ఆగస్టు 2025న పూర్తయింది. రిజిస్ట్రేషన్ ఫీజులు, టాంప్ డ్యూటీని కవర్ చేస్తూ వారు అదనంగా రూ.31.38 లక్షలు చెల్లించారు. ఈ డీల్ కోసం రిజిస్ట్రేషన్ 21 ఆగస్టు 2025న పూర్తయింది. రిజిస్ట్రేషన్ ఫీజులు, టాంప్ డ్యూటీని కవర్ చేస్తూ వారు అదనంగా రూ.31 .38 లక్షలు చెల్లించారు. గత సంవత్సరంలోనే, రన్‌వాల్ ఎలిగంటే ప్రాజెక్ట్‌లో 22 ఆస్తి లావాదేవీలు జరిగాయి, వీటి మొత్తం విలువ రూ.109 కోట్లు. ఈ సొసైటీలో చదరపు అడుగుకు సగటు ధర రూ.33,150గా ఉంది. చాలాకాలంగా ఈ అమ్మడు సినిమాలకు దూరంగా ఉంటుంది. గత సంవత్సరంలోనే,

రన్‌వాల్ ఎలిగంటే ప్రాజెక్ట్‌లో 22 ఆస్తి లావాదేవీలు జరిగాయి, వీటి మొత్తం విలువ రూ.109 కోట్లు. ఈ సొసైటీలో చదరపు అడుగుకు సగటు ధర రూ.33,150గా ఉంది. చాలాకాలంగా ఈ అమ్మడు సినిమాలకు దూరంగా ఉంటుంది.

# ఉత్తర అమెరికాను ఊపేస్తున్న ఓజీ ఫీవర్.





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తాజా సినిమా కోసం అభిమానులే కాదు.. తెలుగు రాష్ట్రాలతో పాటు యావత్ ప్రపంచంలోని పవన్ ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే పవన్ కళ్యాణ్ అభిమానులు ఈ సినిమా రిలీజ్ కు ముందే సందడి చేస్తున్నారు. ఫీవర్ ఉత్తర అమెరికాను తాకింది. విడుదలకు ముందే రికార్డ్ స్థాయిలో టిక్కెట్లు అమ్ముడయ్యాయని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. టిక్కెట్ల అమ్మకాలు రికార్డ్ స్థాయికి చేరుకున్నాయి. ప్రీమియర్‌కు ఇంకా సమయం ఉంది. స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా కోసం ఎప్పటి నుంచో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తు న్నారు. దీంతో ప్యాన్స్ ఉత్సాహం తారాస్థాయికి చేరుకుం టోంది. యాక్షన్-ప్యాక్డ్ యర్‌కు ఇంకా సమయం ఉంది. స్టైలిష్ గ్యాంగ్ గ్యాంగ్‌స్టర్ డ్రామా తెరకెక్కినవిడుదల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించింది. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి తెలుగులో ఓమి భావు అనే విలన్‌గా అరంగేట్రం చేస్తున్నారు. అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్ , శ్రీయా రెడ్డి , హరీష్ ఉత్తమన్ ఇతర ప్రధాన తారాగణం. తమన్ సంగీతం అందించాడు. ఈ సినిమా సెప్టెంబర్ 25, 2025న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఉత్తర అమెరికాలో ప్రీమియర్ ప్రీ-సేల్స్ ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు 45,000 కంటే ఎక్కువ టిక్కెట్లు అమ్ముడయ్యాయని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఒక అద్భుతమైన ఘనత. ఉత్తర అమెరికాలోనే ఈ ప్రీమియర్ ప్రీ సెల్ ద్వారా మిలియన్ గ్రాస్ మార్కును దాటింది. కళ్యాణ్ స్టార్ పవర్‌ను రుజువు చేస్తుంది.

# కిష్కింధపురి' లాంటి హారర్ సినిమా ఇప్పటివరకూ రాలేదు





భైరవం తర్వాత హీరో బెల్లం కొండ సాయి శ్రీనివాస్ నటించిన సినిమా కిష్కింధ పురి. అనుపమా పరమేశ్వర్ హీరోయిన్ గా నటించింది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. 'నేను ఆడియన్స్ కి నచ్చే సినిమాలు చేయడానికి ఇష్టపడతాను. ఆ క్రమంలో చాలా వరకూ మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్స్ వచ్చాయి. అయితే నాకు పర్సనల్ గా ఇలాంటి డిఫరెంట్ సినిమాలు చాలా ఇష్టం. డైరెక్టర్ కౌశిక్ కలిసినప్పుడు కూడా మేము ఇదే మాట్లాడుకున్నాం. అప్పుడు కిష్కింధపురి కథ చెప్పారు. చాలా నచ్చింది. నిజంగా నాకు బాగా ఇష్టమైన జానర్ ఇది. ఆడియన్స్ కి చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఉంటుందని చేసాం. నిన్న ఫస్ట్ టైం థియేటర్స్ లో చూసాం. సినిమా అదిరిపోయింది. ముఖ్యంగా సౌండ్. సలార్ యానిమల్ కాంతారా సినిమాలకు పనిచేసిన సౌండ్ డిజైనర్ రాధాకృష్ణ గారు సౌండ్ ని అద్భుతంగా డిజైన్ చేశారు. మైండ్ బ్లోయింగ్ గా ఉంది. ఈ సినిమాకి అద్భుతమైన సౌండ్ డిజైన్ చేసే స్పేస్ ఉంది. హారర్ మిస్టరీ ఉన్న ఒక కొత్త జానర్ ఇది. టెక్నికల్ అద్భుతంగా ప్రజెంట్ చేశాం. థ్రిల్లర్ జానర్ లో చేసిన రాక్షసుడికి చాలా మంచి అప్లోజ్ వచ్చింది. మహిళ ప్రేక్షకుల నుంచి కూడా సినిమాకి గొప్ప ఆదరణ లభించింది. చాలా రోజుల తర్వాత కిష్కింధపురి తో ఒక స్ట్రైట్ ఫిల్మ్ చేసే అవకాశం దొరికింది. సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాము. ఖచ్చితంగా కిష్కింధపురి' ఆడియన్స్ కి ఒక డిఫరెంట్ థ్రిల్, సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది"దర్శకుడు కౌశిక్ కు మంచి కథ రెడీ చేసుకున్నాడు. అయితే ఇలాంటి జోనర్స్ సినిమాలకి బడ్జెట్ లిమిటేషన్స్ ఉంటాయి. కానీ సాహు గారు ఆడియన్స్ కి ద బెస్ట్ ఇవ్వాలని టెక్నికల్ గా గ్రాఫిక్స్ పరంగా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు. సినిమాకి కావాల్సిన ప్రతిదీ ఇచ్చారు. ఈ సినిమా చేయడం చాలా ప్రౌడ్ గా ఉంది. సినిమాని ఇలా కూడా తీయొచ్చా అనిపించేలా చేసిన సినిమా ఇది. ఈ సినిమా కథలోనే యాక్షన్ ఉంది. మొత్తం ఆర్గానిక్ గా చేసిన సినిమా ఇది. విజువల్ ఎఫెక్ట్స్ సౌండ్ పరంగా ఆడియన్స్ చాలా థ్రిల్ అవుతారు. హారర్ సినిమాలో ఇంత కథ ఉన్న సినిమా నేను ఎప్పుడో చూడలేదు. హారర్ మిస్టరీ రెండు బ్లెండ్ అయిన సినిమా ఇది. ఆడియన్స్ కి సీట్ ఎడ్జ్ ఎక్స్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది.'ఇక అనుపమ పెర్ఫార్మెన్స్ కొత్తగా వుంటుంది. నిజానికి అలాంటి క్యారెక్టర్ చేయడం చాలా టఫ్. నాకు హారర్ సినిమాలంటే ఇష్టం. మా ప్రొడక్షన్ లో చేసిన కాంచన లాంటి సినిమాలు చాలా ఎంజాయ్ చేశాను. టీనేజ్ లో ఉన్నప్పుడు కూడా హారర్ సినిమాలంటే ఇష్టం. ఈ సినిమాని టీనేజ్ ఆడియన్స్ కూడా చాలా ఎంజాయ్ చేస్తారు. హారర్ కారణంగా సినిమాకి ఏ సర్టిఫికేట్ వచ్చింది. ఇంత సీరియస్ హారర్ సినిమా చూసి చాలా కాలం అయిందని సెన్సార్ సభ్యులు చెప్పడం ఆనందాన్నిచ్చింది. ఇలాంటి సినిమాలు అందరూ కలిసి ప్యాక్డ్ థియేటర్లో చూస్తున్నప్పుడు ఆ ఎక్స్పీరియన్స్ వేరే లెవెల్ లో ఉంటుంది. ఈ సినిమా కోసం సువర్ణమాయ రేడియో స్టేషన్ ని సెట్ గా వేశాం. అలాగే రియల్ వాంటెడ్ హౌస్ లో షూట్ చేశాం. అది రియల్ గా పాతబడిపోయిన బిల్డింగు. తర్వాత వాళ్లకి కొత్త బిల్డింగ్ వేసి ఇవ్వడం జరిగింది. ఇక నా నెక్స్ట్ సినిమా టైసన్ నాయుడు షూటింగ్ అయిపోయింది. పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతుంది. హైందవ షూటింగ్ చివరి దశకు వచ్చింది. సమ్మె కారణంగా బ్రేక్ పడింది కానీ ఈపాటికి షూటింగ్ అయిపోయేది. ఈ రెండు కూడా డిఫరెంట్ సినిమాలు. అలాగే పొలిమేర డైరెక్టర్ అనిల్ తో ఒక సినిమా ఉండబోతుంది. అది న్యూ ఏజ్ థ్రిల్లర్' అని బెల్లంకొండ శ్రీనివాస్ చెప్పుకొచ్చారు.

# రజనీకాంత్ కూలీ ఓఎస్‌టీ వచ్చేసింది



సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ "కూలీ" థియేటర్లలో విజయవంతమైన రన్ తర్వాత ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మించింది. ఈ సినిమాను సెప్టెంబర్ 11, 2025 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ చేయనున్నారు. బాక్సాఫీస్ వద్ద మాస్ ఆడియన్స్‌కు పండగలా మారిన "కూలీ" ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించేందుకు రెడీ అవుతోంది. సినిమాను థియేటర్లలో మిస్ చేసిన వారు లేదా మళ్లీ చూడాలనుకునే ఫ్యాన్స్‌కి ఇది గొప్ప అవకాశం. ఓటీటీ విడుదలకు ఒక రోజు ముందు, సెప్టెంబర్ 10న చిత్రబృందం "కూలీ" అసలైన సంగీతాన్ని యూట్యూబ్ సహా అన్ని ప్రముఖ మ్యూజిక్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాంలలో విడుదల చేశారు. యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ అందించిన పాటలు ఇప్పటికే సంగీత ప్రియులను ఎంతగా మాయ చేశాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లుదు చిత్రంలోని ప్రముఖమైన ట్రాక్స్ ఏంటంటే.. =చికిటు, మాబ్‌స్టా, మోనికా.. ఈ పాటలతో పాటు, చిత్రానికి అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రేక్షకులను థ్రిల్ చేయడంతో, ఇప్పటికే మంచి శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. స్టార్స్ ప్రెజెన్స్, పవర్‌ఫుల్ కథనంతో కూడిన యాక్షన్ ఎలిమెంట్స్ ఈ సినిమాకు మంచి తెచ్చిపెట్టాయి. సినిమా థియేటర్లలో హిట్టయిన తర్వాత, ఇప్పుడు ఓటీటీలోకి అడుగుపెడుతున్న "కూలీ" ఫ్యాన్స్‌కి పండుగలా మారనుంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమాను చూసి ఫుల్‌గా ఎంజాయ్ చేయవచ్చు. మరోవైపు %వారూ% రిలీజ్‌తో సినిమాపై మళ్లీ హైప్ పెరిగింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861